# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 20, మే 2023 | 16 పేజీలు





## డంపింగ్ యార్డును త్వరగా వినియోగంలోకి తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ డంపింగ్ యార్డు పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.













2లో...


## దళిత బంధుతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** దళితులు సామాజికంగా, ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలనే లక్ష్యంతో వారిని పారిశ్రామికవేత్తలుగా తిర్చిదిద్దేలా అమలు చేస్తున్న దళిత బంధు పథకంతో లబ్ధిదారులు దినదినాభివృద్ధిని సాధించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు.











## జూన్ 10 నాటికి మన ఊరు, మన బడి పనులు వంద శాతం పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జూన్ 10 నాటికి మన ఊరు మన బడి కింద మంజూరు అయిన పనులు వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.


2వ పేజీలో...









# జూన్ 10 నాటికి మన ఊరు, మన బడి పనులు వంద శాతం పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మన ఊరు మన బడి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి రోజూ ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిపై పర్యవేక్షించాలని, మన ఊరు మన బడి పనుల ఎండి రికార్డులు నమ్మోడు చేయాలని, పనులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. అనంతరం పాఠశాలల వారీగా పనుల పురోగతిపై కలెక్టర్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. మన ఊరు మన బడి పనులను సీరియస్‌గా తీసుకోవాలని, జూన్ 10 నాటికి పనులు పూర్తి కాకపోతే చర్యలుంటాయని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, మండల విద్యా శాఖ అధికారులు, ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులున్నారు.

# ఈ రోడ్డుపై నిత్య ప్రమాదాలు తప్పవా ?

**అధికారులు వెళ్ళే ప్రధాన రహదారి ఇది కాదా ?**
**నెలలో నాలుగైదు ప్రమాదాలు తప్పనిసరి**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు వెళ్ళే ఈ ప్రధాన రోడ్డుపై రాత్రి పూట జర్నీ చేయాలంటే జనాలు జంకుతున్నారు. రోడ్డుపై ఉన్న లోతైన ప్రమాదకర గుంతలతో పరేషాన్ ఆవుతున్నారు. ముఖ్యంగా చిన్న ముల్కనూర్ నుండి కొండాపూర్ వరకు అయితే మరీ ప్రమాదకరమైన గుంతలు దర్శనమిస్తున్నాయి. కొంచెం అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేశారో గాయాలు తప్పవని అంటున్నారు. ఇది కరీంనగర్ వరకు వెళ్ళే ప్రధాన రహదారి కావడం వలన నిత్యం వందలాది వాహనాల రాకపోకలు ఈ రోడ్డుపై సాగుతాయి. ఇతర జిల్లాల హెవీ లోడ్ గల లారీలు కూడా ఇదే రోడ్డుపై నుండి వెళ్తాయి. ఇలా రోడ్డు సామర్థ్యానికి మించి బరువైన బండ రాళ్ళను సైతం మోసుకెళ్ళే రహదారి కూడా ఇదే కావడం బాధాకరం. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రోజు ఇదే రోడ్‌పై జర్నీ చేయడం, గుంతలను చూసి పట్టించుకోక పోవడం కూడా ఓ వింతే. ఇక మండల కేంద్రంలోని రోడ్డు కూడా నరకాన్ని చూపిస్తుందని స్థానిక వాహనదారులు ఆరోపిస్తున్నారు. బస్టాండు సమీపంలో అయితే రోడ్డు అవస్థలు అన్నీ ఇన్నీ కావని అంటున్నారు. ఇక సుందరగిరి నుండి కొండాపూర్ మీదుగా హుస్నాబాద్ వెళ్ళే రోడ్డు చాలా చోట్లలో ధ్వంసం అయి తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి పూట ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన కొండాపూర్ గ్రామస్థులు అంటున్నారు. ఈ గుంతలు పూడ్చకుండా, మరామ్మత్తులు జరపకుండా ఇంకా నిర్లక్ష్యం చేస్తే రోజు రోజుకు గుంతలు మరింత లోతు ఎక్కువైతే ప్రమాదాలు కూడా ఎక్కువ అయితావని వాహనదారులు అంటున్నారు. తాత్కాలిక మరామ్మత్తులు కాకుండా శాశ్వత పరిష్కారాన్ని కల్పించి ప్రమాదాల బారి నుండి రక్షించాలని చిగురుమామిడి మండల ప్రజలు కోరుతున్నారు.

# సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వానాకాలం మొదలవుతున్న సందర్భంగా రైతులు దుక్కులు దున్నడానికి సన్నాహాలు చేస్తున్నారు.వరినాటే ముందు పచిరోట్ట ఎరువులు దుక్కిల కలియదున్నడం ద్వారా భూసారాన్ని పెంచవచ్చు.దుక్కి దున్నిన తర్వాత పచిరోట్ట విత్తనాలు చల్లడం,తడి ఇచ్చిన తర్వాత 45 రోజుకు నారు వేసిన ముందు ఒక సూపర్ ఫాస్ఫెట్ బస్తా చల్లినట్లైతే ఎరువులు బాగా మురిరి భూమికి భూసారాన్ని అందిస్తుంది.పచిరోట్ట ఎరువుల ద్వారా భూమిలోని సూక్ష్మధాతువులు అందుబాటులోకి వస్తాయి.చౌడు నేలల్లో చౌడు అరికడుతుంది.పంటల దిగుబడి పెరడానికి దోహదపడుతాయి.తెలంగాణ ప్రభుత్వం 65 శాతం సబ్సిడీపై పచ్చిరోట్ట ఎరువులు అందిస్తున్నాయి.అన్ని ప్యాక్స్‌లలో ఎఆర్ఎస్‌కె,డిసిఎమ్ఎస్ ద్వారా గ్రామా కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉన్నాయి.40 కిలోల జనుము బస్తా ధర రూ.3500 ఉండగా రాయితీపై రూ.1225కు జిలుగు 30 కిలోల బస్తా ధర రూ.2407 ఉండగా రాయితీపై 843 కే రైతులకు అందిస్తున్నాయి.రైతులు తమ పాస్‌బుక్,ఆధార్‌కార్డు,జిరాక్స్ కాపీలను ఏఈవో లకు అందజేసి,ప్యాక్స్ ఎఆర్ఎస్‌కె డిసిఎమ్ఎస్‌లో విత్తనాలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.జగిత్యాల జిల్లాలో 13300 క్వింటాలులు జిలుగ,1300 క్వింటాళ్ల జనుము కేటాయించడమైనదని వ్యవసాయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మిల్లర్లతో కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెడుతున్న అధికారులు

**- నష్టపరిహారానికి ఇంకెన్ని రోజులు**
**- కలెక్టరేట్లను ముట్టడిస్తాం**
**- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ధ్వజం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చి నెల రోజులు దాటిందని, అయినప్పటికీ బాధితులకు ఇంత వరకు పైసా అందలేదని బిజెపి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐకెపి సెంటర్లలో ధాన్యం కుప్పలు పోసి చాలా రోజులు గడుస్తున్న ఇంత వరకు ధాన్యం కొనుగోలు చేరసిన పాపాన పోలేదని, మిల్లర్లతో కుమ్మక్కైన అధికారులు రైతుల పాలిట శాపంలా మారరని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఆందోళన బాట చేపట్టినట్లు వివరించిన ఆయన ఈ నెల 23, 24 తేదీల్లో అన్ని ఐకెపి సెంటర్లను సందర్శించి, ధాన్యం నిల్వల వివరాలతో నివేదిక తయారు చేసి, కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం బిజెపి నేతలు కాశిపేట లింగయ్య, కౌశిక హరి మాట్లాడుతూ దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన తీరు ఉందని, ఒకవైపు రైతులు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ముఖ్యమంత్రి తనకు పట్టనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ రైతు వ్యతిరేరక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతామని మండిపడ్డారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు కన్నం అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర సంజీవ్ రెడ్డి, నాయకులు ఆది కేశవ రావు, ఠాకూర్ రాంసింగ్, నియోజక వర్గ ఇన్‌చార్జి పిన్నింటి రాజు, మండల అధ్యక్షులు పర్శ సమ్మయ్య, రామన్న, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, మైనారిటీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఎండి.వహీం, మూకిరి రాజు, పెండ్యాల కుమార్ తదితరులున్నారు.



# డంపింగ్ యార్డును వినియోగంలోకి తీసుకురావాలి

మొదటి పేజి తురువాయి..

శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌తో కలిసి అగ్రహారం సమీపంలో నిర్మాణంలో ఉన్న డంపింగ్ యార్డు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డంపింగ్ యార్డులోని కంపోస్ట్ యార్డు, ఘన వ్యర్థాల నిర్వాహణ కేంద్రం, వర్మి కంపోస్ట్, ఎఫ్ఎస్‌టిపిలను పరిశీలించారు. ఇప్పటికే సింహభాగం పనులు పూర్తయినందున షటర్ వర్క్, కిటికీల గ్రిల్స్ పెండింగ్ పనులను పూర్తిచేయాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రంను సిరిసిల్ల మాదిరి నిర్వహించేలా ప్లాన్ చేయాలన్నారు. కంపోస్ట్ యార్డు నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయ సంఘాలకు అప్పగించాలని చెప్పారు. డంపింగ్ యార్డులో ప్రణాళికాబద్ధం పచ్చదనం పెంపుదలకు కృషిచేయాలన్నారు. డంపింగ్ యార్డు పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రజారోగ్య విభాగం డిఈఈ తిరుపతి, మున్సిపల్ ఏఈ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధుతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

మొదటి పేజి తురువాయి..




శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రతిమ మల్టీప్లెక్స్ ఎదురుగా జమ్మికుంట మున్సిపాలిటికి చెందిన దళితబంధు లబ్ధిదారులు 5గురు బృందంగా ఏర్పడి స్థాపించిన ఎసియన్ పెయింట్ షాపును జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతికి, ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించడానికి విభిన్నమైన రంగాలలో పెట్టుబడులు పెట్టి ఆర్థిక అభివృద్ధిని సాధించేలా దళితబంధు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానాలకు చేర్చేలా శ్రీకారం చుట్టిన దళితబంధు పథకం ద్వారా ఇప్పటికే ఎంతో మంది లబ్ధిపొంది ఆర్థిక వృద్ధిని గడించడంతోపాటు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. దళితబంధు పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు పారిశ్రామికంగా, వాణిజ్య, వ్యవస్థాపకతలో పెట్టుబడులు పెట్టి యూనిట్‌ను ప్రారంభించడంతో సరిపోదని, దానిని ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా తీర్చిదిద్దుతు కొనుగోలుదారులను ఆకర్షితులను చేయాలని, ఆర్థిక అభివృద్ధిని సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్సీ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి సురేష్, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నాగార్జున, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజవీరు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**- పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరించాలి**
**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు**



**కరీంనగర్ ప్రభాతవార్త:** ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు అన్నారు. సంతృప్తి కరమైన సేవలందించడం ద్వారా పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందుతుందని పేర్కొన్నారు. శుక్రవారం కమీషనరేట్ కేంద్రంలో నేరసమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. ఛార్జిషీట్లు దాఖలు చేసిన కేసుల్లో వెంటనే సీసీ నెంబర్లను తీసుకోవాలన్నారు. నిందితులు పరారీలో ఉండటం వల్లనే పెండింగ్ కేసులు పరిష్కారం కాలేకపోతున్నాయని తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకుని పెండింగ్ కేసులను పరిష్కారం కోసం సమీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రతినెలా కేసుల పరిష్కారం సంఖ్యను పొంపొందించాలని తెలిపారు. సాంకేతక కారణాలతో పనిచేయని సిసి కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయించాలని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు పనిచేయకపోవడం వల్ల కేసుల చేధనలో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. నేరాల నియంత్రణ, చేధనలో సిసి కెమరాల పాత్రను గుర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరును ప్రతిరోజు సమీక్షించాలని చెప్పారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. లోక్ అదాలత్‌లో రాజీపద్ధతి ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు అధికారులు గ్రామ సందర్శనలు చేస్తూ సమస్యలను తెలుసుకోవడంతోపాటు అల్లర్లు సృష్టించే వారి కదలికలపై దృష్టి కేంద్రికరించాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల్లో ప్రజల రక్షణ, భద్రతల కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అడిషనల్ డిసిపిలు ఎస్.శ్రీనివాస్ (శాంతిభద్రతలు), జి.చంద్రమోహన్ (పరిపాలన), ఎం.భీంరావు(సీఏఆర్), ఏసీపీలు తుల శ్రీనివాసరావు, కరుణాకర్‌రావు, విజయ్‌కుమార్, సి.ప్రతాప్, మదన్‌లాల్, వెంకటరెడ్డి, సత్యనారాయణ, కాశయ్య, శ్రీనివాస్, ఎస్ బిఐ-2 సంతోష్‌కుమార్, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## అన్ని వార్డులలో ఆర్ఆర్ఆర్ సెంటర్ లు ఏర్పాటు చేయాలి

### -- మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో ఆర్ఆర్ఆర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ అన్నారు.



శుక్రవారం పాత మున్సిపల్ ఆఫీస్‌లో జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ ఆర్పీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపాలిటీలో అన్ని వార్డులలో ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీ యూస్, రిసైకిల్) సెంటర్లను చేయాలని, ప్రతి ఇంటిలో వాడిన బట్టలు, పాత పుస్తకాలు, వాడిన షూస్, బొమ్మలు, ప్లాస్టిక్ ఐటమ్స్ ప్రజల దగ్గర నుండి సేకరించి లేని వారికి ఇస్తే ఉపయోగపడతాయని, మిగిలిన వస్తువులన్ని రిసైకిల్ చేసే కంపెనీలకు పంపించడం జరుగుతుందని, ప్రతి వార్డులో తప్పనిసరిగా తాత్కాలిక ఆర్ఆర్ఆర్ సెంటర్ పర్మనెంట్ ఆర్ఆర్ఆర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, సీల్ ఆర్పీలు, ఆర్పీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యుప్ టివి అధినేత ను మర్యాదపూర్వకంగా కలిసిన మత్స్యశాఖ చైర్మన్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రానికి చెందిన యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ని హైదరాబాద్ లో తన నివాసంలో శుక్రవారం మత్స్యశాఖ చైర్మన్ పిట్టల రవీందర్ మర్యాద పూర్వకంగా కలువగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్ద హనుమాన్ జయంతి ముడుపుల ఆదాయం 2.11 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 12 నుండి 15 వరకు జరిగిన పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా దీక్ష స్వాములు, భక్తులు ఆలయంలో శ్రీ స్వామివారికి సమర్పించిన ముడుపులను అధికారులు శుక్రవారం లెక్కించారు. ఈ సందర్భంగా దీక్షస్వాములు ద్వారా రూ. 2 లక్షల 11826 ఆదాయం సమకూరినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ది శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ఇమ్మడిశెట్టి సతీష్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.



## హిమ్మత్ నగర్, రెడ్డిపల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి, హిమ్మత్ నగర్ గ్రామాల సర్పంచులు పోతుల నర్సయ్య, అంగిడి రాధ, ఎంపిటిసీలు నల్ల మమత తిరుపతి రెడ్డి,



ఒడ్డెపల్లి లక్ష్మి భూమయ్య లతో పాటు నేతల ఆధ్వర్యంలో రెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా ఇట్టవేన రాజయ్య, ఉపాధ్యక్షునిగా గుంటి అశోక్, కార్యదర్శిగా పోతుల సురేష్, హిమ్మత్ నగర్ గ్రామ అధ్యక్షునిగా నల్ల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా హైమద్, కార్యదర్శిగా లోనే రాంబాబు లతో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సత్య నారాయణ, రాజవీరులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యోగ,ధ్యానం ద్వార మానసిక రుగ్మతలు దూరం

### -ఎస్వోటు జిఎం ఆర్జీత్రి జి.రఘుపతి

రామగిరి-ప్రభాతవార్త

యోగ,ధ్యానం ద్వార మానసిక రుగ్మతలు దూరం అవుతాయని ఎస్వోటు జిఎం ఆర్జీత్రి జి.రఘుపతి అన్నారు.శ్రీరామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక సెంటినరికాలని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము లోని



సిఈఆర్ క్లబ్ నందు మూడు రోజులపాటు నిర్వహించే యోగ మహోత్సవం కార్యక్రమాన్ని ఎస్వోటు జిఎం ఆర్జీత్రి జి.రఘుపతి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నిత్య జీవితంలో కొంత సమయాన్ని ఖచ్చితంగా యోగా,ధ్యానం కు కెటాయించాలని యోగ ద్వార దీర్ఘకాలిక వ్యాదులను,మానసిక రుగ్మతలను దూరం చేయవచ్చునని,ధ్యానం ద్వారా మన ఆలోచన సరళిలో సమూల మార్పులు చోటుచేసుకుంటాయని అన్నారు.ఇంతమంచి కార్యక్రమాన్ని నిర్వహించుచున్న శ్రీరామచంద్ర మిషన్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ టి.నాగేశ్వర్ రావు,పర్సనల్ డిజిఎం విలాస్ శ్రీనివాస్ పోద్దార్,శ్రీరామచంద్ర మిషన్ శిక్షకులు సి.వి మారుతి రాజు,సి.హెచ్ సరోజ,అంజనా దేవి,లత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా వార్షిక దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### -ఎస్వోటు జిఎం ఆర్జీత్రి

రామగిరి-ప్రభాతవార్త

ఆర్జీత్రి,ఏపిఏ ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో శనివారం స్థానిక సెంటినరికాలని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణమునందు సాయంత్రం 6గంటల నుండి క్రీడా వార్షిక దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి కార్యక్రమానికి కాలని వాసులు,పరిసర ప్రాంతల ప్రజలు,క్రీడా కారులు ,క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్వోటు జిఎం ఆర్జీత్రి,జిపి జి.రఘుపతి ఒక ప్రకటన ద్వార తెలియజేశారు.



## నేరాలు-దారుణాలు



## సమస్యల పరిష్కారానికి టిబిజికెఎస్ కృషి

### - యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టిబిజికెఎస్ ముందుండి కృషి చేస్తుందని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 కార్మికులు



ఎదుర్కొంటున్న సమస్యలను శుక్రవారం ఆయన అధికారులకు వివరించారు. కలిశారు. ప్రాజెక్ట్‌లో కొత్తగా నిర్మించిన బేస్ వర్క్‌షాప్‌లో, స్కూటర్ స్టాండ్ వద్ద కార్మికుల సౌకర్యార్థం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, ఇతర సివిల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన సమస్యలపై ఇప్పటికే అక్కడికి వచ్చిన కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర, నీటి సమస్యలపై, మ్యానే ఏర్పాటు విషయపై అయిలి శ్రీనివాస్ అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ మధుసూదన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, వర్క్‌షాప్ హెచ్‌ఓడి రామక్రిష్ణ, సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, యూనియన్ నాయకులు, జిఎం కమిటీ మెంబర్లు రావుల భాణాకర్, ఫిట్ సెక్రటరీలు కొంగ రవీందర్, రవీందర్ రెడ్డి, ఆవునూరి రాజేశం, బ్రాంచ్ సెక్రటరీ కర్ర శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీలు ఎడ్ల సుధాకర్, అంజయ్య, రమేష్, కనకయ్య తదితరులున్నారు.

## ఆత్మీయ సమ్మేళనం అభినందనీయం

### - టెక్నీషియన్లు అంతా ఒక చోటు కలవడం సంతోషదాయకం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఆత్మీయ సమ్మేళనం అభినందనీయమని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని జిడికె 9వ ఇంక్లయిన్ గనిలో పని చేసి రిటైర్డు అయిన మాజీ టెక్నిషియన్లు, ఉద్యోగులను, ప్రస్తుతం ఆర్జీ 2లో పని చేస్తున్న టెక్నిషియన్లు అందరూ కలిసి శుక్రవారం కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరై మాట్లాడారు టెక్నిషియన్ మాజీ ఉద్యోగులు, ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారు ఒక చోట కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. సింగరేణిలో వారు పని చేసిన సమయంలో వారి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఒకరికొకరు సంతోషంగా మాట్లాడుకోవడం అభినందనీయమని అన్నారు. మాజీ ఉద్యోగులను ఒక తాటిపైకి తీసుకు వచ్చి నిర్వహకులను అభినందించారు. ఇలాంటి సమ్మేళనాలను నిర్వహించుకోవడం ఎంతో సంతోష దాయకమని అన్నారు. అనంతరం నిర్వహకులను జిఎం శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. అలాగే మాజీ టెక్నిషియన్లు సైతం శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. నిర్వహకులు నాచకోని దశరథం గౌడ్, కొత్త సత్యనారాయణ రెడ్డి, చెరుకు ప్రభాకర్ రెడ్డి, అనంత రాములు, వై.సారంగపాణి, సురేష్, సాంబ శివ రావుతోపాటు టెక్నిషియన్లు తదితరులున్నారు.



## సుందరయ్య ఆశయ సాధనలో ఇండ్ల స్థలాలు సాధిస్తాం

**కోరుట్ల, ప్రభాతవార్త**

సుందరయ్య ఆశయ సాధనలో భాగంగా కోరుట్లలో ఇండ్ల స్థలాలు సాధిస్తామని సీపీఐ (ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లేల బాలకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని సంగెంరోడ్డు జంబిగద్దె ప్రాంతలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎం రాష్ట్రకార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, సీఐటీయూ కార్యదర్శి రమేష్, సీపీఎం జిల్లా కన్వనర్ తిరుపతినాయక్‌లు మాట్లాడుతూ సుందరయ్య తన సొంత జీవితాన్ని ప్రజల కొరకు అంకితం చేశారని, పార్లమెంట్‌లో మొట్టమొదటి ప్రతిపక్షనాయకుడు సుందరయ్యని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, జిల్లా, పోరాట కమిటీ నాయకులు చౌదరి, రాజలింగం, మహిపాల్, రజియాసుల్తానా, పొచ చ్చన్న, రాజశేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై అనీల్‌ను సస్పెండ్ చేయడం హేయమైన చర్య : భజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాములు

**కోరుట్ల, ప్రభాతవార్త**

ఒక బస్సులో ఇద్దరు ఆడవాళ్ల మధ్య జరిగిన గొడవని మత విద్వేషంగా సృష్టికరించి ఎంఐఎం పార్టీ చేసిన ఒత్తిళ్లకు తలొగ్గి ఎస్సై అనీల్ యాదవ్‌ను సస్పెండ్ చేయడం హేయమైన చర్యలని భజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాములు అన్నారు. పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని భజరంగ్‌దళ్ చేపట్టిన బంద్ కార్యక్రమంలో పోలీసు అధికారులు అత్యుత్సహంతో కార్యకర్తలపై కేసులు వేయడం, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చ ర్యలు పునారావృతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలంతా ఏకమై జిల్లా వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం చేయడానికైనా, హైకోర్టులో ఇలాంటి పోలీసు వాల్ల అక్రమాలను తీసకెళ్లి పోరాటం చేయడానికైనా సిద్దంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు.



## కొండంత రాగం తీసి, గోరంత పాట పడిన చందంగా వేజ్‌బోర్డు ఒప్పందం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

కోల్‌కత్తాలో శుక్రవారం జరిగిన 11వ వేజ్‌బోర్డు చర్చల్లో బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందంపై వేజ్‌బోర్డు సంఘాలు కొండంత రాగం తీసి, గోరంత పాట పడిన చందంగా ఉందని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్ విమర్శించారు. కేవలం అలవెన్స్‌లలో గానీ, ఇంటి అద్దెలో గానీ, అండర్ గ్రౌండ్ అలవెన్స్‌లలో పెంపుదల కేవలం ఒక శాతం నుంచి మూడు శాతం లోబడే ఉన్నదని, గడిచిన రెండు, మూడు సంవత్సరాల నుంచి కరోనా పరిస్థితుల నేపథ్యంలో దేశంలో విపరీతంగా ధరలు పెరిగి సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి ఉందని, వేజ్‌బోర్డు సంఘాలు, బొగ్గు పరిశ్రమ యాజమాన్యాలు, కేంద్ర ప్రభుత్వం అలాంటి చర్యలు తీసుకోకపోగా బొగ్గు గని కార్మికులను అవమాన పరిచే విధంగా కేవలం మూడు శాతానికి లోబడి పెంపుదల చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికుల డిమాండే లేకుండా వేజ్‌బోర్డు సమావేశాలు ముగిస్తే కాంట్రాక్టు కార్మికులంతా వేజ్‌బోర్డు సంఘాలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.



## టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోహెల్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అహ్మద్ సోహెల్ జన్మదిన వేడుకలను టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఆర్.అక్బర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ మంత్రి, ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ, టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్‌రావు సూచనల మేరకు బర్త్‌డే వేడుకలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు అడ్డగట్ల గంగాధర్, మైనార్టీ అధ్యక్షుడు రజియొద్దీన్, బోయిని నరేష్, రఘు, రంజిత్, సుధీర్, కృష్ణ, షాకీర్, జవీద్, సల్లూ, అల్లు, ఉస్మాన్, తైసిర్, ఇమ్రాన్, ఫైసల్, రాజు, ముజ్జు, చంద్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఉపకులాల పోరాట సమితి ఉపాధ్యక్షునిగా అర్జున్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన ఉపాధ్యక్షునిగా జగిత్యాల పట్టణానికి చెందిన కొండ్లెపు అర్జున్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్సీ 57ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ ్యక్షుడు బైరి వెంకటేశం తెలిపారు. నూతనంగా ఎన్నికైన అర్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాల్లో ఎస్సీలలో ఉన్న 57ఉపకులాలు తీవ్ర అన్యా యానికి గురవు తున్నారన్నారు. ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో అన్ని ఉపకులాల ఐక్యతకు, సంఘ బలోపేతం కోసం సంఘ నిర్ణయం మేరకు నియమాల పరిధిలో విశేష కృషి చేస్తానన్నారు.



## సీయం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**కోరుట్ల, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యూలర్ చేస్తూ క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నందుకు సంతోషిస్తూ కోరుట్ల వీఆర్ఏ సంఘ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీయం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు గొడిసెల గంగాధర్ మాట్లాడుతూ సీయం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని తమను రెగ్యూలర్ చేయడం పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వీరయ్య, కోరుట్ల మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.






## పాత్రికేయుడు ఖాజీ నజీర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

గత మూడు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందిన



సీనియర్ పాత్రికేయులు ఖాజీ నజీర్‌ఉద్దీన్ కుటుంబ సభ్యులను ఆదుకుంటామని కోరుట్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్-143జిల్లా అధ్యక్షుడు శికారీ రామకృష్ణలు అన్నారు. శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ఆర్గనైజింగ్ సెక్రటరీలు మహ్మద్ సాజిద్‌అలీ, పాత్రికేయులు మహ్మద్ ముబీన్, ఫెరోజ్, సలావొద్దీన్, ముక్రం, అబ్దుల్ ఖాదర్, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల ఆదాయ పన్నును ప్రభుత్వమే భరించాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

కోల్ ఇండియా తరహాలో సింగరేణి కార్మికుల ఆదాయ పన్నును రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ యాజమాన్యమే భరించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై శుక్రవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కోల్‌కత్తాలో జరుగుతున్న జెబిసిసిఐ



11వ వేతన ఒప్పందం 10వ కమిటీ సమావేశంలో మెరుగైన వేతన ఒప్పందం, అలవెన్స్‌లు సాధించి తీరుతామని ఆయన అన్నారు. త్వరలోనే కొత్త జీత భత్యాలు, ఏరియర్స్ బకాయిలు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, సాయివేణి తిరుపతి, వై.సారంగపాణి, పెంచాల వెంకటస్వామి, పోతరవేణి విజయ్ కుమార్, బోడకుంట రాజేశం, ఎల్లావుల కోటయ్య, తాట్ల లక్ష్మయ్య, నూతి శ్రీమన్నారాయణ, ఆరెల్లి వెంకట రాజం తదితరులున్నారు.

## సమస్యలపై సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లండి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి కార్మికుల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి గురువారం రాత్రి వినతి పత్రాన్ని సమర్పినంచారు. గోదావరిఖనిలో జరిగిన బహిరంగ సభ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కలిసి సింగరేణి కార్మికుల సమస్యలపై వివరించి, సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు మెండే శ్రీనివాస్, ఎస్.వెంకన్న, ఉల్లి మొగిలి, ఆసరి మహేష్, తోట నర్సింహా రావు, గుత్తికొండ గోపాల్, అన్నం శ్రీనివాస్, ముకుంట్ల రామన్న తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

# లలితా సహస్రనామ పఠనంతో అభీష్ట సిద్ధి

## 108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప

## పొలాస ఆలయంలో ఘనంగా కుంకుమార్చన



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** లలితామాత సహస్రనామ పఠనంతో అమ్మవారిని ఆర్చిస్తే అభీష్టసిద్ధి కలుగుతుందని పొలాసలో కొలువైన 108 శ్రీ చక్రసహిత లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితమాత అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శ్రీ లలితామాత నామ స్తోత్ర పారా యణం స్వరూప ఆధ్వర్యంలో భక్తులు, సుహాసినిలు, భక్తి శ్రద్దలతో లలితా సహస్ర నామ పారా యణం, మణిద్వీప వర్ణన గావించారు. మహిళలు శ్రీ చక్రాలను కుంకు మార్చన చేశారు. ఈ సందర్భంగా చెల్లం స్వరూప మాట్లాడుతూ అమ్మ కృప కటాక్షాలు అందరిపై ఉండాలని వేడుకున్నారు. అమ్మ వారిని ఏ రూపంలో పూజించినా లలితా సహస్రనామ పారాయణం చేయడం వల్ల అపారమయిన ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. మణిద్వీప వర్ణన చేయడం వల్ల అంతా మంచే జరుగు తుందని స్వరూప అన్నారు. కార్యక్ర మానం తరం హాజరైన భక్తులకు అన్న దానం నిర్వ హిం చారు. ఈ కార్య క్రమంలో పొంపట్టి రవీందర్, మారం కైలాసం, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, విజ్ఞాన్ రవీందర్ రావు, వేముల కేశ వరెడ్డి, చెల్లం సత్తయ్య, సుహాసినిలు పొంపట్టి సులోచన, పెద్ది అశ్విని, పూటురి కళ్యాణి, పెద్ది అర్చన, లక్ష్మి, సుజాత, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## విలేఖరి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన 10 టివి రిపోర్టర్ బాలసాని చంద్రమౌళి గౌడ్ అమ్మమ్మ బొమ్మగాని మధురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు బొమ్మగాని వెంకటి గౌడ్, చంద్రయ్య గౌడ్, తిరుపతిగౌడ్‌లను బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపిపి ఎండి బషీర్, అంబర్‌పేట ఎంపిటిసి జాడి సుజాత-రాజేశం, నాయకులు బాల్‌లింగ్ గౌడ్, ఉప సర్పంచ్ పున్నం రెడ్డిలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి తిరుపతి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, 34వేల రూపాయల విలువజేసే చెక్కు మంజూరు అయ్యింది. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో ఈ మేరకు శుక్రవారం మాజీ ఎంపీపీ, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి లబ్దిదారునికి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాసి రమేష్, వార్డు మెంబర్ కాసిపేట ఐలమ్మ మధునయ్య, యూత్ అధ్యక్షులు బూడిద ప్రసాద్, హైస్కూల్ చైర్మన్ కనవేన రవి, బర్ల సదానందం, అగ్గిమల్ల కొమురయ్య, దొంతరవేన సీతారాజయ్య తదితరులున్నారు.

## ఖమ్మంపల్లిలో కంటి వెలుగు ముగింపు

### - సిబ్బందిని సన్మానించిన సర్పంచ్

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ఈ నెల 04న ప్రారంభమైన కంటి వెలుగు శిబిరం శుక్రవారంతో ముగిసింది. కంటి వెలుగు ద్వారా గ్రామంలో కంటి సమస్యలతో బాధ పడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలను అందించడమే కాకుండా, ఆపరేషన్లు అవసరమున్న వారిని సిఫారస్సు చేశారు. కంటి వెలుగు ద్వారా వైద్య సేవలందించిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సర్పంచ్ సముద్రాల రమేష్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అనవేన శంకర్, బిల్‌కలెక్టర్ మనోజ్ తదితరులున్నారు.

## చేతివృత్తిదారులకు ఆర్థికసాయం హర్షణీయం టిబిసి జేఎసి



**జగిత్యాల,ప్రభాతవార్త :** తెలంగాణ కెబినేట్ సమావేశంలో చేతివృత్తి దారులకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడం పట్ల టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తమ సంఘం తరపున హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం టిబిసి యువజన జేఏసి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కులవృత్తిదారుల ఆర్థిక చేయూతకు మంత్రివర్గ కమిటీ ఏర్పాటుపై హర్షం వ్యక్తం కోసం సమావేశం జరిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హరి అశోక్‌కుమార్ మాట్లాడారు. రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, రజక, మేదరి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, తదితర కులవృత్తిదారులకు ఆర్థికంగా చేయూత అందించాలని తీర్మానం చేయడమే కాకుండా వారి అభివృద్ధికి సంబంధించిన విధి విధానాలను రూపొందించేందుకు బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయడం కుల వృత్తులకు పూర్వవైభవం తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సమావేశంలో టిబిసి సంక్షేమ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యాక్షుడు సింగం భాస్కర్, యువజన జెఏసి జిల్లా అధ్యక్షుడు కూసరి అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పంబాల రాంకుమార్, మహిళ విద్యార్థి జెఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమాచారి, రైతు జెఏసి జిల్లా అధ్యక్షుడు పుప్పాల కిశోర్‌కుమార్, కార్యదర్శి లైసెట్టి వెంకట్, ఉద్యోగుల జెఏసి జిల్లా అధ్యక్షుడు సిహెచ్ కృష్ణ, టిబిసి సంక్షేమ యువజన మహిళ ఉద్యోగ, కార్మిక, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పద్మశాలీల ఐక్యతకు ప్రతీ ఒక్కరూ ముందుండాలి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



పద్మశాలి ఐక్యతకు ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పూసాల మాజీ సర్పంచ్ సాయిరి పద్మ మహేందర్ అన్నారు. వారి వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, ఘనంగా నిర్వహించారు. రానున్న ఎన్నికలలో అందరం ఐక్యతతో రాజకీయ చైతన్యంతో ఏకమై పద్మశాలీల సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, పద్మశాలి యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి, తొగరాయి మాజీ సర్పంచ్, సుల్తానాబాద్ మండలం పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గుండ మురళీ, మున్సిపల్ అధ్యక్షుడు ఆడేపు అంబదాస్, తుమ్మ రాములు, పెగడ పరుశరాములు, మేర్గు వెంకన్న, వెంగల బిక్షపతి, రమణ, మల్లేశం, రమేష్ తదితరులున్నారు.

## పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం, అన్నదాతకు శాపం

### -కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్




**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** పాలకుల నిర్లక్ష్యం...అధికారుల అలసత్వం రెండు అన్నదాతకు శాపమని మారా యని కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు, సుప్రీం కోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్ తెలిపారు. శుక్రవారం హైదరా బాద్ నుండి ఆయన విలేకరులతో ఫోన్‌లో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తుకాలు మందకొడిగా నడుస్తున్నాయని, కొనుగోలు సెంటర్లలో సంబంధితాధికారుల పర్యవేక్షణ కొరవ డడంతో మిల్లర్ల దోపిడికి తెరలే చిందని ఆరోపించారు. తప్పతాలు పేరిట జరుగుతున్న మోసాలపై రైతులు గగ్గోలు పెట్టిన పాలకులు చీమకుట్టినట్లు కూడా లేకపోవడం విస్మయం కల్గిస్తుందన్నారు. ఇప్పటికే ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు తప్పా తాలు పేరిట పరిమితికి మించి కటింగ్ చేసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని దీనిపై సంబంధితా ఆధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించకపోవడంపై ప్రభుత్వానికి రైతులపై ఏ పాటి గౌరవం ఉందో తెలిసిపోతుందని తెలిపారు. ప్రతి సీజన్‌లో తప్ప తాలు పేరిట మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నిలువు దోపిడి చేయడం ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే యుద్ధ ప్రతిపాదికన వరిధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలి

### -అదనపు కలెక్టర్ మంద మకరంద



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** గ్రామాల్లో పారిశుధ్యం పనులు మరింత మెరుగు పరచాలని అధికారులకు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ మంద మకరంద ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం మండలంలోని మెట్లచిట్టాపూర్, వెల్లుల్ల గ్రామాలలో చేపడుతున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కాలినడకతో అడిషనల్ కలెక్టర్ పర్యటించి పారిశుధ్య పనుల నిర్వహణను, మురికి కాలువలను ఆయన పరిశీలించారు. వీధుల్లో పేరుకు పోయిన చెత్తా చెదారంను తొలగించాలని, పారిశుద్ధ్యం పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో చేపడుతున్న స్పెషల్ డ్రైవ్‌కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజలకు తడిపొడి చెత్తపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతతో పాటు మరుగుదొడ్డి నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని, నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్ రజిని తిరుపతి, డిపిఒ నరేష్, ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, డిఎల్‌పిఒ శ్రీనివాస్, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఎపిఒ తిరుపతిరావు, కార్యదర్శి దివ్య, వైద్య, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# మిల్లర్ల దోపిడితో రైతులు నష్టపోతున్నారు

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి రూరల్ / మల్లాపూర్ - ప్రభాతవార్త :

మిల్లర్ల దోపిడితో రైతులు నష్టపోతున్నారాని ప్రభుత్వం మిల్లర్ల దోపిడిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. శుక్రవారం మెట్‌పల్లి మండలంలోని మేడిపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను, మల్లాపూర్ మండలంలోని ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రంను జువ్వాడి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును జువ్వాడితో తెలుపుకున్నారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి కృష్ణారావు చెమటోడ్చి పండించిన పంటను



అమ్మడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకవస్తే త్వరితగతిన కొనుగోళ్ళు చేపట్టకపోవడం, ఒక క్వింటాల్‌కు వద్దు మూడు నుండి ఐదు కిలోల ఆధిక తూకం వేయడం, ఆధిక తూకం తర్వాత కూడా మళ్ళీ కటింగ్ చేయడం, కొనుగోళ్ళకు తగ్గట్లు సమాయానుసారం లారీలు వచ్చేలా చర్యలు లేకపోవడం ఇలా నానా ఇబ్బందులకు రైతులను గురి చేస్తున్నారాని తెలిపారు. వీట న్నింటికి పరిష్కారం చూపుతూ అమోద యోగ్యమైన రీతిలో కొనుగోల్లు కొనసాగించాలని కోరుట్ల నియోజకవర్గం తరుపున రైతుల పక్షాన నిలబడి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్య క్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయ కులు కొమొరెడ్డి లింగారెడ్డి, నాయకులు అందె మారుతి, చాకలి రాజన్న, శేఖర్, ఏనుగు రాజేందర్, రవీంధర్‌రెడ్డి, నూతుల జీవన్‌రెడ్డి, లింగారెడ్డి, నారాయణ, ప్రసాద్, కలాలి నర్స య్య, మిట్టపల్లి జలపతిరెడ్డి, బాజోజి సత్య నారాయణ, పోతు శేఖర్, మక్కాల శ్రీహరి, అచ్చా శ్రీను, బియ్యం నారాయణ, గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష సమావేశంలో ఓటు నమోదు పకడ్బంధీగా నిర్వహించాలి

**-- తహశీల్దార్ కె. రమేష్**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్ కె. రమేష్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఓటు హక్కు నమోదుపై వివిధ పార్టీల అభిప్రాయాలు తెలుపగా తహశీల్ధార్ కె. రమేష్ మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకులకు ఓటు హక్కు నమోదు చేయించాలని చనిపోయిన వారు ఉంటే వారి డెత్ సర్టిఫికేట్ ద్వారా వారి ఓటు హక్కు తొలగించబడుతుందని, డబుల్ ఓట్లు ఉన్నట్లయితే ఆధార్ కార్డు అనుసంధానం చేసి వారికి ఒకటే కాడ ఓటు హక్కు ఉండేటట్లు చేస్తామన్నారు. మండలంలో ఆధార్ కార్డ్ అనుసంధానం 90 శాతం పూర్తయిందన్నారు. ప్రతి పార్టీ నాయకులుగా బూత్ లెవెల్ గా ఒక ఏజెంట్ నియమించి ఓటర్ నమోదు అలాగే చనిపోయిన వారిని తొలగించడం డబుల్ ఓట్లు ఉన్నట్లయితే వారిని ఆధార్ అనుసంధానంతో ఒకే చోట ఉండేటట్లు చూడాలని దీనిని అఖిలపక్ష నాయకులు పకడ్బందీగా నిర్మించాలని కే. రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కొప్పుల రవి, బిఎస్పి పార్టీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి సాతూరి అనిల్, బిఎస్పి ఎపార్టీ మండల అధ్యక్షులు పల్లె ప్రశాంత్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాకేష్, బిఎస్పి సీనియర్ నాయకులు పల్లె సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తను మున్సిపల్ వాహనాలకు అందించాలి

**-మున్సిపల్ వైస్‌చైర్మెన్**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

తడి,పొడి చెత్తను మున్సిపల్ వాహనాలకు అందించాలని మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయిని చంద్రశేఖర్ రావు తెలిపారు. పట్టణం లోని 26వ వార్డులో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వ ర్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు శుక్రవారం పర్యటించి చెత్తపై, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఇంటి వద్దనే చెత్తను వేర్వేరు చేసి ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ ఆటోలకు అందించాలన్నారు. రోడ్లపై, డ్రైనేజిలలో చెత్తను పారవేయవద్దని, ఇంటి పక్కన గల ఖాళీ స్థలాలో కూడా చెత్తను పారవేయవద్దని ఆ చెత్త వల్ల దోమలు తయారై ప్రజలకు ఆనారోగ్యంకు గురి అవుతారాని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చుదామని ఇందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ఇంజనీర్ విష్ణు, ముజిబ్,పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ఘనంగా సన్మానం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని విశ్వకర్మ భవన్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విశ్వబ్రహ్మణ విద్యార్థులను విశ్వబ్రహ్మణ మనుమయ సంఘ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించి వారికి మెమోంటోలను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ మనుమయ సంఘ నాయకులు పులిమామిడి చంద్రయ్య, శంభోజి శ్రీధర్, బొమ్మెన చంద్రయ్య, రత్నాకర్, సుతారి రాజశేఖర్, రవీంధర్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



ప్రముఖ కమ్యూనిస్ట్ నాయ కుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, కమ్యూనిస్ట్ గాంధీ గా పేరొందిన సుంద రయ్య తెలుగునాట కమ్యూ నిస్ట్ ఉద్యమ నిర్మా తలలో ఒకరైన సుందరయ్య 38వ వర్ధంతి జమ్మికుంట పట్టణంలోని సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు మాట్లాడుతూ.... కుల వ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కుల సూచికను తొలగించుకున్నారని అన్నారు. సహచరులు ఆయనను కామ్రేడ్ పిఎస్ అని పిలిచేవారని అన్నారు. పార్లమెంట్ సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడని, ఆ సమయంలో పార్లమెంట్ కు కూడా సైకిల్ మీద వెళ్ళేవారన్నారు. 1985, మే 19న పుచ్చలపల్లి సుందరయ్య కన్నుమూశారు. ఈ కార్యక్రమంంలో సిపిఎం పార్టీ నాయకులు వడ్లూరు కిషోర్, దాసరి మొగిళి, జక్కుల కుమార్, మారపల్లి కిరణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులను కించపరిస్తే సహించేది లేదు

**-అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గనవేని మల్లేష్‌యాదవ్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



యాదవులను కించపరిస్తే సహించేది లేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై యాదవ సమాజంపై అనుచిత వాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి బేషరత్‌గా క్షమాపణలు చెప్పాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గనవేని మల్లేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవ కుల వృత్తులను కించపరిచే విధంగా రేవంత్‌రెడ్డి మాట్లాడాటాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్‌రెడ్డి యాదవ సమాజానికి క్షమాపణ చెప్పకపోతే రాష్టంలో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ మండల ఉపాధ్యక్షుడు బజారు మదన్ యాదవ్, అధికార ప్రతినిధి అల్లె చంద్రయ్య యాదవ్, నాయకులు తోట్ల శ్రీనివాస్ యాదవ్, తోట్ల భూమరెడ్డి యాదవ్ సంఘ రవి యాదవ్, వేల్పుల రవి యాదవ్, తాలుక రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలి

**-- మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 27 వరకు నిర్వహిస్తున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో మురికి కాలువలు, డ్రైనేజీలతో పూటిక తీయుటకు రోడ్లకు ఇరువైపులా శుభ్రం చేయుట కూలిపోయిన ఇండ్ల వ్యర్థాలను తొలగించుట పబ్లిక్ టాయిలెట్లను శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు మున్సిపాలిటి పరిధిలోని 30 వార్డులకు గాను 30 మంది వార్డు ఆఫీసర్లను కేటాయించి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సివిల్ సప్లై జిల్లా అధికారి సురేష్ రెడ్డి, కమీషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 18, 22, 24, 25, 29 వార్డులలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బందికి వార్డు ఆఫీసర్లకు, ఆర్పీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధికారి సురేష్ రెడ్డి, కమీషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ భూపాల్ రెడ్డి, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అంబేద్కర్ సచివాలయంలో తొలిసారిగా జరిగిన కెబినేట్ సమావేశంలో విఆర్ఎలను క్రమబద్ధీకరణ చేసి అర్హతను బట్టి పదోన్నతులు, వారసులకు ఉద్యోగాలు వంటి ఆంశాలపై జూన్2 లోగా జీఒ ఇవ్వాలని సిఎస్‌ను ఆదేశించిన తరుణంలో హర్షం వ్యక్తం చేస్తూ ఇబ్రహీంపట్నం మండల విఆర్ఎలు తహసీల్దార్ కార్యాలయం వద్ద సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ముఖ్యమ ంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎ సంఘ నాయకులు సుధాకర్, కైలాష్, వైశాలి, నర్సయ్య, రజిత, రాజ్‌కుమార్, రాజేశ్వర్, రాములు, ఉదయ్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిడిఎంఎ ఆదేశాల మేరకు మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు సూచనలతో శుక్రవారం నుండి మే 27 వరకు అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 9వ వార్డులో చేపట్టిన పారిశుధ్య పనులను కమిషనర్ అన్వేష్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వార్డులలో ఉన్న చెత్తా చెదారాన్ని రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను మరియు నిర్మాణాలచే వెలువడిన వ్యర్థాలను మున్సిపల్ సానిటేషన్ సిబ్బందితో తొలగించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా వారు నివసిస్తున్న ఇంటిపక్కల చెత్తా చెదారం ఉంటే మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని అలాగే వార్డులలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను మున్సిపల్ వార్డు అధికారులు గుర్తించి దాదాపు 70 మందికి నోటీసులు ఇవ్వడం కూడా జరిగిందన్నారు. రానున్న వర్షాకాలంలోపే శిథిలావస్థలో ఇంటిలో నివసిస్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే కౌన్సిలర్ దృష్టికి లేదా అధికారుల దృష్టికి, మా దృష్టికి తీసుకువస్తే సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ కిరణ్, వార్డు ఆఫీసర్ మురళి, జవాన్ అయితం మహేష్, సిస్టం మేనేజర్ వంశీకృష్ణ, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం

## సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు స్కైలాబ్ బాబు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

విలువలు త్యాగాలు నిరాడంబతరకు నిలువెత్తు నిదర్శనమైన ఆదర్శ ప్రజానేత సిపిఎం అగ్రనేత సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సుందరయ్య 38 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం స్కైలాబ్ బాబు మాట్లాడుతూ సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా తన కుటుంబంలోనే సాంఘిక సంస్కరణ ఉద్యమానికి ప్రారంభించి తన వాటను ప్రజలకు పంపిణీ చేసిన మహానీయుడు అని అన్నారు. నేటి భూర్జవ రాజకీయ నాయకులతో స్వార్యం అణిచివేత దోపిడి వంటి లక్షణాలు పెరిగి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్రలు ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, ముషం రమేష్, నాగరాజు, విమల, అరుణ్, అశోక్, శ్రీధర్, సదానందం, పద్మ, ప్రశాంత్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు భవన నిర్మాణ పనులకు భూమిపూజ

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డిసేవ సంక్షేమ సంఘంలో అదనపు నిర్మాణ పనులకు శుక్రవారం న్యాప్‌క్యాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు భూమిపూజ నిర్వహించారు. అదనపు నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరి చేసినట్లు తెలిపారు. ఎంపిటిసి నిధులతో రూ.1లక్ష60వేల బోరుమోటర్ మంజూరిచేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, జడ్పిటిసి కొమిరిశెట్టి విజయ, సెస్‌డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్, బిఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షులు పాపగారి వేంకటస్వామిగౌడన, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్యాల రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, సంఘ నాయకులు అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, మైసిరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చెన్నారెడ్డి కిష్టరెడ్డి లతోపాటు పలువురు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సౌడాలమ్మ కళ్యాణ మహోత్సవం

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సౌడాలమ్మ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 16వ తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం పట్నం, కళ్యాణం, గావు పట్టుట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, సర్పంచి లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ అబ్రహం, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, నాయకులు ఈర్లపల్లి రాజు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం చివరిరోజు దిష్టికుంభం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మోత్కుపల్లి గణేష్, ధర్ర అంజయ్య, కొట్టే కిష్టయ్య, మోత్కుపల్లి మధు, పాటి సుధాకర్, పొంచెట్టి అంజయ్య, బొడ్డు కృష్ణ, పత్తిపాక శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు 10 డెలివరీలు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు 10 డెలివరీలు చేసినట్లు మెడికల్ సూపరిండెంట్ రేగులపాటి మహేష్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెలివరీలలో ఆరు సాధారణ కాన్పులు,



నాలుగు ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. డెలివరీలో పాల్గొన్న డాక్టర్లు, సిబ్బందిని అభినందించారు. మొదటి కాన్పులో నార్మల్ డెలివరీ అయి ఆడబిడ్డ జన్మిస్తే వారికి ఉయ్యాల ఇస్తున్నామని తెలిపారు. వేములవాడ, చుట్టుపక్కల మండలాల ప్రజలు ఏరియా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య సుధా, సంతోష్‌చారి, తిరుపతి, జ్యోతి, హెడ్ నర్సు స్టెల్లా, స్టాఫ్ నర్సు భాగ్యలక్ష్మి, లక్ష్మీ దేవరకొండ, అరుణ్‌సాయి, జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల క్రాసింగ్ వద్ద కొత్తగా వేసిన రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి శుక్రవారం గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు కావడంతో వాహనాలు చాలా స్పీడ్‌గా వెళ్తున్నాయని, దీనివల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది కాబట్టి త్వరగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి విన్నవించినట్లు తెలిపారు.




# ఈనెల 21 మ్యూజికల్ కాన్సెప్ట్ ఈవెంట్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బి4 అధ్వర్యంలో ఈ నెల 21న మ్యూజికల్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బి4 ఫౌండేషన్స్ సభ్యులు మోహన్ కృష్ణ వర్మ తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ మ్యూజికల్ కాన్సర్ట్ నిర్వహించి వాటి ద్వారా వచ్చే అదాయంను సామాజిక సేవకు ఉపయెగించడం జరుగుతుందని అన్నారు. 300 టికెట్, సెగ్మెంట్‌ల టికెట్ ధరలను నిర్ణయించడం జరిగిందని అన్నారు. వితంతులకు ఉపాది అవకాశాలు, వృద్దులకు చేయిత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. టికెట్‌లను అన్‌లైన్ బుక్ మై షో, సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ ఘట్, అంబేద్కర్ చౌరస్తా, రాజు పాన్ షాప్, వేములవాడ భాస్కర్ ప్రదేశాలలో టికెట్‌లను లభిస్తాయని తెలిపారు. ఈ వెంట్‌లను నిర్వహిస్తు సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు నవీన్ కుమార్, విలాస్, కీర్తన రెడ్డి, కిరణ్, వంశీకృష్ణ, భానుప్రకాష్, లవన్, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర లాభాలకు ఆయిల్ పామ్ సాగు చేయండి

## -జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



సుస్థిర లాభాలకు ఆయిల్‌పామ్ సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా అధికారి మాట్లాడుతు అయిల్‌పామ్ సాగుకు ఆమ్ముకోడానికి ఇబ్బంది ఉండుదు, పంట మొక్కలు ఇచ్చిన కంపెని వారు ఇచ్చి దళారులు లేకుండా నేరుగా కోనడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటితే నాల్గవ సంవత్సరం నుండి 30 సంవత్సరాల వరకు ప్రతి జూలై నెల నుండి నిరంతర దిగుబడి వస్తుందని అన్నారు. రైతు యజమాన్యాన్ని బట్టి పంట దిగుబడి ఎకరానికి 10 నుండి 15టన్నుల వస్తుందని అన్నారు. గరిష్ట ధరలు టన్నుకు 10వేల నుండి 24వేల ధర ఉంటుందని అన్నారు. సందేహాల ఉంటే దగ్గరలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అన్నారు.

# గీతనగర్, శివనగర్ పాఠశాలను పరిశీలించిన ఆర్‌జెడి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు గీతనగర్, శివనగర్ పాఠశాలల శుక్రవారం ఆర్‌జెడి సత్యనారయణ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి, జిల్లాలోనే మొదటి స్థానం ఉండటానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. లైబ్రరీ కంప్యూటర్, లాబ్, సైన్స్ లాబ్ ఆటామిక్‌లాబ్, డైనింగ్ హాల్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించాలని సూచించారు. శివనగర్ మనబస్తి, మనబడిలో ఎన్నికైన పాఠశాలలో ప్రభత్వం సరఫరా చేసిన డిజిటల్ టీవిలను, సోలార్ విద్యుత్, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. విద్యార్థులు రాసిన సిరిసిల్ల సిరిమల్లె పుస్తకాన్ని ప్రధానోపాధ్యాయిలు పరబ్రహ్మమూర్తి ఆర్‌జెడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రమేష్, విద్యాధికారి రఘుపతి, కోఆర్డినేటర్ విద్యాసాగర్, నాగుల భాగ్యలక్ష్మి, శ్రీధర్, కౌన్సిలర్ దేవదాస్, మల్లరపు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# సర్క్యూట్‌తో అంటుకున్న నిప్పును ఆరుపుతున్న రైతులు

### 15ఎకరాలలో మొక్కజొన్న పంట.. కాలిబూడిదైంది
### విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల మంటలు





**జమ్మికుంట, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టించి.. పెట్టుబడుల కోసం అప్పులు చేసి పండించిన 15ఎకరాలలో నోటికి వచ్చిన మొక్కజొన్న పంట విద్యుత్ షాక్ సర్క్యూట్ మంటలు చెలరేగి నాలుగు గంటల పాటు మండే మంటల్లో కాలిబూడిదైన మొక్కజొన్న ఆ గ్రామంలో రైతులను విషాదంలో నింపింది. వివరాల్లోకి వెళ్తే హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన తిప్పరబోయిన కొంరెల్లి, గారెంపల్లి రాజేశ్వర్‌రావు, తిప్పరబోయిన శ్రీకాంత్, తిప్పరబోయిన సుమన్, తిప్పరబోయిన రజినీకాంత్, ఇంగ్లే నేతాజీ, నీల వేణు, ఇంగ్లే రవీందర్‌లకు చెందిన 15ఎకరాల మొక్కజొన్న పంట కాలిబూడిదకావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పంటచేను రైతులతో పాటు ఇరుగుపొరుగు రైతులు పరుగెత్తుకు వచ్చి మంటలను ఆర్పడానికి ఎంత ప్రయాత్నించినప్పటికి వడగాలులు మొక్కజొన్నచొప్పను చుట్టుముట్టి బీకరంగా మంటలు లేసాయి. ఫైరింజన్‌కు ఫోన్ చేసినప్పటికి పంటచేనులో పొవడానికి దారిలేక ఊరిబయటనే ఫైరింజన్ ఆగిపోయింది. పంటచేన్ల వద్ద గత నాలుగు సంవత్సరాలుగా వ్యవసాయ బావులకు ఉన్న విద్యుత్ వైర్లు, 5-6 ఫీట్ల ఎత్తులో ఉండడం, పెనుగాలులకు విద్యుత్ తీగలు ఒకదానికొటి తాకి మంటలు చెలరేగినట్లు ప్రత్యేక్షసాక్షులు చెబుతున్నారు. 5ఎకరాలలో కోసిన మొక్కజొన్న చేను కంకులు పొట్టుతీసి సాళ్లలోనే ఉంచారు. కోసిన మరో 5ఎకరాల మొక్కజొన్న చేను కర్రకు ఉన్న మొక్క.జొన్న పొట్టుతీయలేదు. మరో 5ఎకరాల మొక్కజొన్న చేను రెండు రోజులలో కోయవల్సి ఉంది. దురదుష్టవశాత్తు ఒక్కసారిగా అగ్ని ప్రమాదం జరగడంతో 15ఎకరాల నోటికాడికి వచ్చిన మొక్కజొన్న పంట బూడిదపాలైంది. మంటలార్పడానికి రైతులు చేసిన ప్రయత్నాలు ఎంతమాత్రం ఫలించలేదు. అగ్ని ప్రమాదం సంఘటన తెలుసుకున్న వ్యవసాయ శాఖ అదికారి ఎఈవో తిరుపతి, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పూర్తి వివరాలు పరిశీలించారు. 15ఎకరాలలో జరిగిన పంటనష్టం సుమారు 10లక్షల మేర ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. నష్టపోయిన రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ టి మొగిలి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.

**రైతన్నలు కోయ్యకాలుకు నిప్పు పెట్టకండి...:** హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, వీణవంక, కమాలాపూర్ మండలాల పరిధిలో మరో 10రోజుల్లో వరి కోతలు పూర్తికానున్నాయి. రైతన్నలు దున్నడానికి ఇబ్బందిగా ఉంటుందని, కొందరు పొలంలోనే ఉండిపోయిన గడ్డిని తీసివేయలేక కొయ్యకాలుకు నిప్పు పెట్టడంతో ప్రతియేటా పలు పెనుప్రమాదాలు జరుగుతున్నాయని, గత సంవత్సరం హుజురాబాద్, జమ్మికుంట మండలాలలో పంట పొలంలోనే కొయ్యకాలు అంటిపెట్టిన పాపానికి అగ్గిమంటలు చుట్టుముట్టి ఇద్దరు రైతులు కాలిబూడిదైపోయిన సంఘటనలు రైతులకు విధితమే. అయినప్పటికి రైతులు అలాంటి పనులు మానుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అదికారులు రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కొయ్యకాలుకు అంటిపెట్టిన నిప్పు పెనుగాలుల వల్ల కిలోమీటర్ల మేర అంటుకుని గడ్డివాములు, పశువుగొట్టలు, పశువులు నిప్పుల్లో మాడిపోయిన సంఘటనలు మర్చిపోరాదని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### - ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. కార్పొరేట్ ఆదేశాల మేరకు ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని, తద్వారా పర్యావరణాన్ని పరిక్షించాలని, సింగరేణి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తుందని, ప్రభావిత ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటుతూ, వాటిని పెంచుతూ ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గంద్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ ట్రెజరర్ శ్రావణ్ కుమార్, ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఆక్టింగ్ ఎన్విరాన్మెంట్ అధికారి మల్లికార్జున్ యాదవ్, జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్, ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, కో ఆర్డినేటింగ్ అధికారి బంగారు సారంగపాణి, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

# ప్రైవేటు కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### - పర్లపల్లి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన రావుల
### - సర్పంచ్ పనితీరును అభినందించిన చైర్మన్
### - రాష్ట్ర విద్యా, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** కార్పొరేట్‌ను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా మన ఊరు మన బడి కార్యక్రమాన్ని సిఎం కేసీఆర్ ప్రారంభించారని రాష్ట్ర విద్యా, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పర్లపల్లి, నల్లగొండ గ్రామాల్లో పర్యటించిన ఆయన ప్రైమరీ స్కూల్, హైస్కూల్ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే లక్ష్యంతో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించామని, ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే " మన ఊరు - మన బడి " కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 9వేల కోట్లతో 26వేల పాఠశాలల్లో భవనాలు, మరుగుదోడ్లు, నీటి వసతి, బోధన, క్రీడా సామాగ్రి, సాంకేతిక విద్య వంటి అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఒక కరీంనగర్ జిల్లాలోనే 230 పాఠశాలలకు రూ. 90 కోట్లు కేటాయించామన్నారు. అదే విధంగా పర్లపల్లి స్కూల్ ను 47 లక్షల నిధులతో జిల్లాలోనే మోడల్ స్కూల్ గా తీర్చి దిద్దారన్నారు. పిల్లలకు అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. జూన్ మాసంలో పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులు కూడా కృషి చేయాలని కోరారు. అంతకు ముందు సర్పంచ్ మాదాడి భారతి దేవిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, డిఈఓ జనార్ధన్ రావు, ఎంపిడివో రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ ఎల్పీ కార్యదర్శి మాదాడి రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ సుద్దాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





# వాహనదారులు త్రైమాసిక పన్నులు చెల్లించండి

### - ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** త్రైమాసిక పన్నులు చెల్లించని రవాణా వాహనదారులు తక్షణమే పన్ను చెల్లించాలని లేని పక్షంలో తనిఖీలలో పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా విధిస్తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2023 - 24 సంవత్సరానికి ప్రభుత్వం నిర్ధేశించిన 345 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు రహదారి భద్రతను పెంపొందించేలా రవాణా శాఖ అధికారులు కృషి చేయాలని కోరారు. ఓవర్ లోడ్ తీసుకొని వెళ్ళే వాహనాలతో పాటు త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై దృష్టి సారించాలని సూచించారు. వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలని, టి ఆప్ ఫోలియో పై అవగాహన కల్గించాలని అన్నారు. ప్రభుత్వ భూమి లేని రవాణా శాఖ కార్యాలయాలకు సంబంధిత కలెక్టర్లను సంప్రదించి భూమి సాధించాలని, భూమి ఉన్న కార్యాలయాలు బిల్డింగ్ కట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్స్ రంగారావు, అల్లె శ్రీనివాస్, ఉమా మహేశ్వర్ రావు, నాగలక్ష్మి, సిరాజుద్దీన్, మసూద్ అలీ, కిషోర్ చంద్ర రెడ్డి, మసూద్ ఆలీ, భీం సింగ్, వెంకట రమణ, లక్ష్మి, నారాయణ, అశోక్, కరుణాకర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలలో ఉద్యోగాల కోసం దరఖాస్తులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే అభ్యర్థులకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ హైదరాబాద్ వారు విదేశాలలో గల క్రింది ఖాళీల కోసం అభ్యర్థులను ఎంపిక చేయడం కోసం కరీంనగర్‌లో తేది 2023 మే 23న అవగాహన, నమోదు కార్యక్రమం నిర్వహిస్తుంది.ఖాళీల వివరాలు కింది విధంగా కలవు.జర్మనీ దేశంలో బిఎస్సీ నర్సింగ్,జిఎన్ఎం చేసిన అభ్యర్థులు 20-35 సంవత్సరాల మధ్య వయసు గల వారికి నర్సింకేరిర్ అవకాశాల కోసం మీట్ ప్రాసెసింగ్ అండ్ ఫుడ్ రిటైల్ సేల్స్,కన్స్ట్రక్షన్స్ వేర్ హౌస్ క్లర్క్,ట్రక్ డ్రైవర్,పిట్టర్,టర్నర్ అండ్ సిఎన్‌సి ఆపరేటర్ మొదలగు ఖాళీలకు 22 నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులు ముందస్తు అనుభవం అవసరం లేదు. యూఏఈ దేశంలో బ్లాస్టర్ పెయింటర్,క్లీనర్,జనరల్ హెల్పర్, ఫోరెమన్- బ్లాస్టింగ్ పెయింటింగ్,ఫోరెమన్,ప్లాటర్,ఇటీవి డ్రైవర్,పైపు పిట్టర్ ,ప్లేటర్, ఫ్యాబ్రికేటర్, స్కాఫోలర్స్, ఏసి టెక్నీషియన్,హెచ్‌విఏసి టెక్నీషియన్. ఆస్ట్రేలియా : దేశంలో సిఎన్‌సి మిషినిస్ట్, పోలాండ్ : దేశంలో వెల్డర్స్ పిట్టర్ మలేషియా : దేశంలో టెక్నికల్ సుపరిండెంట్ వంటి మొదలగు ఖాళీల కోసం అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత డాక్యుమెంట్స్‌తో కరీంనగర్‌లోని ఉజ్వల పార్క్ ఎదురుగు గల టాస్క్ రీజనల్ సెంటర్ ఐటి టవర్స్‌లో తేది 2023 మే 23 నాడు టామ్‌కామ్ వారు నిర్వహించు నమోదు కార్యక్రమంకు హాజరు కాగలరు.మరిన్ని వివరాల కోసం సంబంధిత వెబ్‌సైట్‌లో లేదా 7893566493, 9951909863, 8328602231ని సంప్రదించండి.విదేశాలలో ఉద్యోగం చేయాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని జిల్లా ఎంప్లామెంట్ అధికారి బి.సత్యమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 10గంటలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, అదనపు జిల్లా డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ టి.శ్రీనివాస రావు తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థలో పని చేసే సిబ్బందికి వివిధ అంశాలపై న్యాయ విజ్ఞానాన్ని అందించనున్నట్లు జడ్జి తెలిపారు.

# 'కాకా' కోటపై కాంగ్రేయుల కన్ను..?

- పెద్దపల్లి పార్లమెంట్‌పై దృష్టి సారించిన బిఆర్‌ఎస్ పార్టీ
- మూడవ స్థానంలో భాజాపా... ఈసారైనా వివేక్ రాణిస్తారా?
- కీలకం కానున్న పెద్దపల్లి పార్లమెంట్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మలిచిన జి.వెంకటస్వామి కోటపై కూడా ఈసారి తన తనయుడు డాక్టర్ వివేక్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా విజయం సాధించి, తమదైన పతాకాన్ని ఎగురవేయడానికి సిద్ధమయ్యేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దాదాపుగా మూడున్నర దశాబ్దాల క్రితం 1989వ సంవత్సరంలో అప్పటికే కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీలక పదవులు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఒక దళిత నాయకునిగాజాతీయ స్థాయిలో ఒక వెలుగు వెలిగిన వెంకటస్వామి గుడిసెల వెంకటస్వామిగా వేలది మంది గుడిసెల వాసులకు అండగా నిలిచారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంపై తనదైన ప్రత్యేకతను ఏర్పరుచుకున్నారు. అప్పటికే ఇక్కడి చెన్నూరు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన అన్నయ్య కుమారుడు జి.ఈశ్వర్‌ను 1972, 1977 సంవత్సరాలలో రెండు పర్యాయాలు మేడారం ఎమ్మెల్యేగా గెలిపించాడు. మొత్తం మీద పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌లో రెండు ఎస్సీ నియోజక వర్గాలలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న తన ఆధీనంలోకి తీసుకొని తనదైన రాజకీయ ముద్ర వేశారు. ఆ తరువాత 1989లో జరిగిన తొమ్మిదవ లోక్ సభ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ తీసుకొని ఇక్కడ రాజకీయ అరంగేట్రం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎస్సీ నియోజక వర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఇందులో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి నాలుగు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల మూడు అసెంబ్లీ నియోజక వర్గాలున్నాయి. భౌగోళికంగా పెద్ద విస్తీర్ణం కలిగి ఉంటుంది. ఈ పార్లమెంట్ సెగ్మెంట్‌లో దాదాపు 800 గ్రామ పంచాయతీలతో సుమారు 14 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. చారిత్రకమైన ఈ నియోజక వర్గంలో ఎక్కడెక్కడి వారో 1977లో వి.తులసి రాం, 1980లో కోదాటి రాజమల్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నాయకత్వం వహిస్తుండగా, 1984లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గొట్టె భూపతి పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతున్న సమయంలో 1989లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా అరంగేట్రం చేశాడు జి.వెంకటస్వామి (కాకా). అదే విజయంతో వరుసగా మూడు 1989, 1991, 1996 వరుస విజయాలతో హ్యాట్రిక్ కొట్టి పెద్దపల్లికి కాంగ్రెస్ పార్టీకి పెట్టిన కోటగా, కాంగ్రెస్ పార్టీకి కంచుకోటను నిర్మించారు. ఆ తరువాత వచ్చిన 1998, 1999లో వరుసగా కాంగ్రెస్ కోటను టిడిపి అభ్యర్థి డాక్టర్ చెలిమల సుగుణ కుమారి రెండు విజయాలు సాధించి ఆమె ఖాతాలో వేసుకున్నారు. అయిన మొక్కవోని ధైర్యంతో మూడవసారి 2004లో తిరిగి వెంకటస్వామి విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. ఆ తరువాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికలలో 2009లో వెంకటస్వామి తనయుడు డాక్టర్ వివేకానందను పార్లమెంట్ సభ్యులుగా, తన పెద్ద కుమారుడు వినోద్‌ను చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిపించి డైరెక్ట్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా, వివేక్‌ను పార్లమెంట్ సభ్యునిగా ఇద్దరికీ రాజకీయ వారసత్వాన్ని ఇచ్చి, ఆ రాజకీయ కురువృద్ధుడు జి.వెంకటస్వామి ప్రత్యక్ష రాజకీయాల నుంచి స్వచ్ఛందంగా విరమణ చేశారు. ఇక ఆ తరువాత ఇద్దరు కూడా రాజకీయాలలో రాణించలేకపోతున్నారు. తర్వాత 2014లో జరిగిన పదహారవ లోక్ సభ ఎన్నికలలో డాక్టర్ వివేక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అలాగే చెన్నూరు, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలలో పోటీ చేసిన వినోద్ కూడా రాణించలేకపోయారు. మకుటం లేని మహారాజులాగా దాదాపు ఆరు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి రాష్ట్రంలో, కేంద్రంలో పలు కీలక శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించి జి.వెంకటస్వామి ఒకానొక సమయంలో దేశ అధ్యక్షుల పీఠానికి ఎంపిక జరిగే సమయం కూడా వచ్చింది. ఆ మేరకు ఢిల్లీ స్థాయిలో చర్చ కూడా జరిగింది. కొన్ని రాజకీయ పరిణామాల ఫలితంగా ఆ రోజు ఆ గొప్ప అవకాశాలు చేయి జారాయి.



అంతేగాకుండా కాకా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ శాశ్వత సభ్యులుగా కూడా కొనసాగారు. మరో గొప్ప పని ఏమి చేశారంటే ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు తనదైన శైలిలో కృషి చేశారు. 2004లో ఉద్యమాన్ని మరింత ముందుకు పోయేందుకు సహకరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయంగా ఎన్నికల పొత్తులపై ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో మాట్లాడారు. ఆయన పార్టీ అగ్ర నాయకత్వంతో ఒత్తిడి కూడా తెచ్చి తెలంగాణ ఉద్యమాన్ని తమదైన శైలిలో సహాయ సహకారం కూడా చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా నాయకత్వం వహించడమే కాదు... ఆయన దిక్సూచిగా కూడా ఉన్నారు. అందుకు ఆయన వారసత్వం కొనసాగుతున్న వివేక్ నిర్ణయాలు కొంత విమర్శలు ఎదుర్కొంటున్నాయనే అపవాదులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రస్తుతం వివేక్ ఎక్కిన పడవ ఏ తీరం చేరుకుందో అనే ఆసక్తి రాజకీయ వర్గాలలో నెలకొని ఉంది. ఇక ఇప్పుడు రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి నియోజక వర్గం పెట్టని కోటగా ఉండవచ్చు. 1989 నుంచి దాదాపు ఆయన విజయాలే ఇందుకు నిదర్శనం. సుగుణ కుమారి మిత్ర పక్షాల సహకారంతో ఒకసారి గెలిచింది. 1998లో ఒక్కసారి పెద్దపల్లి పార్లమెంట్ చరిత్రలోనే భాజాపా అభ్యర్థిగా గోదావరిఖని పట్టణానికి చెందిన కాసిపేట లింగయ్య అనే నవ యువకుడు పోటీలో ఉన్నాడు. ఆయన ఆ రోజుల్లో 1,58,979 (ఒక లక్ష యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది) భారీ సంఖ్యలో ఓట్లు సాధించాడు. ఆ తరువాత 20 సంవత్సరాలు గడిచాక 2019వ సంవత్సరంలో జరిగిన పదిహేడవ లోక్ సభ ఎన్నికలలో గోదావరిఖని పట్టణానికి చెందిన సోగాల కుమార్ భాజాపా అభ్యర్థిగా పోటీ చేసి 92,606 ఓట్లు సాధించారు అంటే లక్ష దగ్గరగా వచ్చారు. కేంద్రంలో అధికార పార్టీ ప్రచారంలో అన్ని అస్త్రాలు వినియోగించిన ఓట్ల సంఖ్య ఎందుకు పెరగలేదని రాజకీయ వర్గాలు సమాలోచనలు చేయాలని పలువురు ప్రముఖులు భావిస్తున్నారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ కూడా బిఆర్ఎస్‌గా విస్తరించడం లాంటి పరిణామాలతో కూడా ఈసారి తెలంగాణ రాష్ట్రంలోని పార్లమెంట్ స్థానాలపై కూడా దృష్టి బిఆర్ఎస్ పార్టీ కేంద్రీకృతమై ఉంటుంది. అలాగే బిఆర్ఎస్ పార్టీ కూడా సింగరేణి కార్మిక వర్గం నుంచి అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశాలున్నాయి. కేంద్రంలో ప్రభుత్వం కొనసాగిస్తున్న భారతీయ జనతా పార్టీ మరోసారి విజయం సాధించి, హ్యాట్రిక్ పొందాలన్న బిజెపి తనదైన ప్రత్యేకతతో ఆచితూచి అడుగులు వేస్తోంది. ప్రత్యామ్నాయం అయిన బిజెపి పార్టీకి ధీటుగా బిఆర్ఎస్ పార్టీ కూడా హ్యాట్రిక్ సాధించడంతోపాటు పార్లమెంట్ సభ్యుల సంఖ్య పెంచాలని ప్రత్యేక దృష్టిసారించింది. ఈ క్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బిజెపికి ప్రత్యామ్నాయంగా త్రిముఖ పోటీ జరిగే అవకాశాలు పెద్దపల్లిలో కనిపిస్తున్నాయి.

# జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టాలి

- రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు
- నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మిన వారిపై పిడియాక్ట్ - జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో నకిలీ విత్తనాలతో రైతులు మోసపోయి ఇబ్బందులు పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో తహసిల్దారు, మండల వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన విత్తన, ఎరువులు, పురుగు మందుల చట్టాలు, నియంత్రణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలతో ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాక రైతులు అప్పుల పాలవుతున్నారని, ఇలాంటి దళారులను కట్టడి చేయడానికి జిల్లాలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటిని రూపొందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మొదలు కొని గ్రామం వరకు ఏర్పాటు చేసిన ప్రతి ఫర్టిలైజర్ షాపులను కమిటి సభ్యులు తనిఖీలు చేపట్టి షాపులోని స్టాకును పరిశీలించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లుగాని, వాటిని సరఫరా చేసినట్టుగా గాని దృష్టికి వచ్చిన తనిఖీలు చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశగా నకిలీ విత్తనాలు, ఎరువుల గురించి ప్రతి రైతుకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ.. జిల్లాలో నకిలీ విత్తనాలు అనేవి లేకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీలు చేపట్టాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువుల గురించి రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ఫర్టిలైజర్ షాపును తనిఖీలు చేసి స్టాకు, రికార్డులను పరిశీలించాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారిని గుర్తించినట్లయితే వారిపై చట్టపరంగా పిడియాక్ట్‌లను నమోదు చేయాలని తెలిపారు. అంతకు ముందు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులలో నకిలీ, అసలైన విత్తనాల గురించి అందించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంయుక్త కలెక్టర్ నవీన్ నికోలస్, అడిషనల్ సిపి చంద్రమోహన్, శిక్షణ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, పోలీస్, తహసిల్దార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






# మహిళా రక్షణకు 181 హెల్ప్‌లైన్

- పిల్లల మొబైల్ వినియోగం పట్ల శ్రద్ధ వహించాలి
- జిల్లా మహిళా సఖి కేసు వర్కర్ శారద



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** మహిళలకు అండగా ఉంటూ,వారి రక్షణకు 181 హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు సఖి సెంటర్ కేసు వర్కర్ శారద అన్నారు. జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు 181 హెల్ప్‌లైన్ నెంబర్ అవశ్యకత,సఖి సెంటర్ ద్వారా మహిళలకు అందిస్తున్న సేవలను కూలీలకు ఆమె వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలకు అండగా నిలుస్తూ,సఖి సెంటర్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్నమన్నారు. గృహ హింస,వరకట్నం వేదింపులు,పనిచేసే చోట మహిళలకు వేధింపులు,లైంగిక హింస,ఆడపిల్లల అక్రమ రవాణా,అమ్మకం నివారణలో సఖి సెంటర్ పక్షాన నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. బాలికలు, స్త్రీలపైనైగే హింస ఆపేందుకే సఖి సెంటర్ ఆధ్వర్యంలో పల్లెపల్లెనా వాడవాడల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మహిళలు,బాలికల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మహిళ రక్షణకు ఏర్పాటు చేసిన 181 నెంబర్‌ను ఆపద సమయాల్లో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల గంగాధర్,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో జీవో ప్రకారం వేతనాలు రాక కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని విఠల్‌నగర్ జోన్ పరిధిలోని సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఆయన శుక్రవారం కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసలే చాలీచాలని వేతనాలతో ఓ వైపు దుర్భర జీవితాలను కాంట్రాక్టు కార్మికులు గడుపుతుంటే, సమయానికి జీతాలు ఇవ్వక వేధింపులకు గురి చేస్తున్నారని, ఈ క్రమంలో కుటుంబాలను వెల్లదీయలేక కాంట్రాక్టు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, నాయకులు చుక్కల శ్రీనివాస్, తాళ్లపల్లి యుగేందర్, బొంతల లచ్చన్న, వీరబోయిన రవి యాదవ్, కొప్పుల శంకర్, గాజుల కిరణ్, దూళికట్ట సతీష్, కుకట్ల శ్రీనివాస్, రాంకుమార్, అల్లి శంకర్, అశ్రఫ్‌తోపాటు తదితరులున్నారు.

### పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తితో

# ఇళ్లు సాధించుకుందాం

- సిపిఎం రాష్ట్ర నాయకులు భూపాల్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తితో ఇళ్లు సాధించుకుందామని సిపిఎం రాష్ట్ర నాయకులు భూపాల్ అన్నారు. గోదావరిఖని జంగాలపల్లి సిపిఎం పార్టీ భూ పోరాట కేంద్రం వద్ద పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరించి, సుందరయ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, అనంతరం ఆయన, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడారు. ఉన్నత సామాజిక వర్గంలో జన్మించిన పుచ్చలపల్లి బడుగు, బలహీన వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు కల్పించడం కోసం పోరాడిన గొప్ప వ్యక్తని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వేల్పుల కుమారస్వామి, నాగమణి, సమ్మక్క, సాగర్, కష్ణ, సురేష్, శివ కుమార్ తదితరులున్నారు.



# ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు స్వాగతకార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మంథని - ప్రభాతవార్త
అఖిలభారత కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహిస్తూ కర్నాటక రాష్ట్రంలోని కళ్యాణ కర్నాట ప్రాంత ఇంచార్జీగా ఉండి కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేసి మంథని ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు ఈనెల 21న మంథనికి వస్తున్న సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలుకటానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కదలిరావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు నెల రోజుల పాటు కర్నాటక రాష్ట్రంలో ఎన్నికల ఇంఛార్జీగా వ్యవహారించి కీలక ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేసి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఈనెల 21న సాయంత్రం 4గంటలకు మంథనికి వస్తున్న నేపథ్యంలో ఘనస్వాగతం పలుకటానికి కమాన్‌పూర్ మండలం సహితం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగత పలుకాలని ఆయన కోరారు. అదేవిధంగా రెండవసారి భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షునిగా ఎన్నికైన ఐత ప్రకాశ్‌రెడ్డిని, మాలమహానాడు రాష్ట్రఉపాధ్యక్షునిగా నియమితులైన నూకల బానయ్య, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన పైనాల రాజును కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, రావికంటి సతీష్, ఆజీంఖాన్, జంజర్ల శేఖర్, మారుపాక నిహారిక, పేరవేన లింగయ్య, ఎరుకల ప్రవీణ్, పెంటరి రాజు, భండారి ప్రసాద్, మేదరవేన పర్వతాలు యాదవ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపల్లి మార్కెట్ యార్డు ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

**మిల్లర్ల దోపిడి వెంటనే అరికట్టాలి**

**జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ డిమాండ్**

**అరెస్టు చేసిన గొల్లపల్లి పోలీసులు**

గొల్లపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మిల్లర్లు 40 కిలోల బస్తాకు 3 కిలోల కటింగ్ చేస్తూ, రైతులను మోసం చేస్తున్నారని మిల్లర్ల దోపిడిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గొల్లపల్లి మార్కెట్ యార్డు ఎదుట రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని లక్ష్మణ్ కుమార్‌ను అరెస్టు చేసి గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో పోలీసులకు రైతులకు మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం జిల్లా డిసిఓ రామానుజ చారి గొల్లపల్లి మార్కెట్ యార్డును సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసు కున్నారు. మార్కెట్ యార్డులో సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ రైతులు కష్టపడి పంట పండిస్తే మిల్లర్లు క్వింటాలుకు 6 కిలోల వరకు కటింగ్ చేస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటు న్నారని, దీని మీద చాలా సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి స్పందన లేదని, మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి ప్రతి గింజ కొనుగోలు చేస్తాం అని ప్రకటించిన మరుసటి రోజు నుండే బస్తాకు 3 కిలోల కటింగ్ చేస్తేనే మిల్లర్లు లోడ్ దించు కుంటామని లేకపోతే దించుకోమని రైతులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ ధాన్యంగా చూపిస్తున్నారని బస్తాకి 2 నుంచి 3 రూపాయల చొప్పున వేయిటేజి వసూలు చేస్తున్నారని, అధికార పార్టీకి చెందిన వారే మిల్లర్ల దోపిడిని నివారించాలని జిల్లా అధికారులను కలెక్టర్ కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని మిల్లర్లు మాత్రం కటింగ్ చేసిన దాంట్లో ఎవరి వాట వారికి ఇస్తున్నామని మమల్ని ఎవరు ఏమి చేయ్యలేరని బెదిరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి, సీనియర్ నాయకుడు బీమా సంతోష్, సర్పంచ్ రేవెళ్ల సత్యనారాయణగౌడ్, సర్పంచ్ చిర్ర గంగాధర్, హరి కిరణ్, వెంకటేష్‌గౌడ్, శ్రీధర్, రాజారావుదొర, యూత్ అధ్య క్షులు తిరుపతి, నేరెళ్ల మహేష్, ప్రవీణ్, విక్రమ్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జగిత్యాలలో జర్నలిస్టుల నిరసన**



జగిత్యాల,ప్రభాతవార్త :
హైదరాబాద్‌లో ఎబిఎన్, హెచ్ఎంటివి కెమెరామెన్, జర్నలిస్టులపై జరిగిన దాడి అమానుషమని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని జగిత్యాల ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. హైదరాబాద్ జర్నలిస్టులపై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం జగిత్యాల జర్నలిస్టులు స్థానిక తహశీల్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న ఎబిఎన్, హెచ్ఎంటివి జర్నలిస్టులపై దాడి చేయడం దారుణమని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగాయని దాడులు చేసే వారిపై న్యాయస్థానాలు తీవ్రంగా పరిగణిస్తున్న మార్పులు రావడం లేదన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొన్నప్పుడే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని శ్రీనివాసరావు అన్నారు. ఎంపి అవినాష్‌రెడ్డి అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి వంశీతో పాటు హెచ్ఎంటివి ఆనంద్, ఎబిఎన్ శ్రీనివాస్‌తో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులను కలిసిన రాష్ట్ర ఒడ్డెర సంఘం అధ్యక్షులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం జరిగిన కేబినేట్ మీటింగ్‌లో తెలంగాణలో కులవృత్తుల ప్రోత్స హానికి రూ.1 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించగా తమ ఒడ్డెర కులస్తులను కూడా ఈ జాబితాలో చేర్చి ప్రయోజనం చేకూర్చాలని రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్‌లను కలిసి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర ఒడ్డెర సంఘం అధ్యక్షులు వల్లేపు మొగిలి, సంఘ నాయకుల, పాల్గొన్నారు.

# పోస్టు మార్టం గదిని ఏర్పాటు చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గత కొన్ని ఏళ్లుగా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం గది లేక పలువురు ప్రమాదాల బారిన పడి చనిపోతే మృతదేహాన్ని పెద్దపల్లి వద్ద పోస్టు మార్టం నిర్వహించడం, దాంతో మృతుని బంధువులు నానా ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించి, అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కావాలని పోస్టు మార్టం గదిని పెద్దపల్లికి తరలించారని పలువురు నాయకులు ఆరోపించారు. సుల్తానాబాద్ సివిల్ ఆసుపత్రిలో పోస్టు మార్టం గదిని వెంటనే ఏర్పాటు చేయాలని, లేకుంటే నిరసనలు ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అంతటి అన్నయ్య గౌడ్, చిలుక సతీష్, బాబు, పన్నాల రాములు, కుమార్, కిషోర్, రాజయ్య, రఫీక్, రాజు, మోబిన్, తిరుపతి, రాయలింగు తదితరులున్నారు.

# సింగరేణి పురోభివృద్ధికి పాటు పడాలి

**- ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త.
సింగరేణి పురోభివృద్ధికి నూతనంగా జాయిన్ అవుతున్న ఉద్యోగులు మరింత పాటు పడాలని ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యూఎ కింద ఆర్జీ 1 ఏరియాలో నలుగురు డిపెండెంట్లకు యాజమాన్యం ద్వారా జారీ అయిన ఉద్యోగ నియామకపు ఉత్తర్వులను జిఎం చింతల శ్రీనివాస్ శుక్రవారం జిఎం కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఒఎఐ ట్రెజరర్ శ్రావణ్ కుమార్, ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ, జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జ్ ప్రవీణ్ కుమార్, ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, కో ఆర్డినేటింగ్ అధికారి బంగారు సారంగపాణి, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.



# సిఎం కెసిఆర్ చిత్ర పటానికి విఆర్ఎల పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త.
ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మండలంలోని విఆర్ఎలు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఎస్ మండల జెఎసి అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ సచివాలయంలో తొలిసారిగా జరిగిన కేబినేట్ సమావేశంలో విఆర్ఎలను క్రమబద్ధీకరణ చేయడం, అర్హత బట్టి పదోన్నతులు ఇవ్వడం, వారసులకు ఉద్యోగాల్లోకి తీసుకోవడంపై జూన్ 2లోగా జీవో ఇవ్వాలని సిఎస్‌ను సిఎం కెసిఆర్ ఆదేశించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజు, విఆర్ఎలు శివ, రాజయ్య, అంజి, మణికంఠ, అయోధ్య, రాజు, నారాయణ, స్వప్న, మణిశ్వరీ, శ్రీధర్, సది తదితరులున్నారు.

# కడుపు మండిన అన్నదాత రోడ్డెక్కి నిరసన


**- ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆందోళన**
**- గంటసేపు ఆందోళన**
**నిలిచిపోయిన వాహనాలు**

మంథని - ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతను అన్నివిధాలుగా ఆదుకుంటామి చెప్పిటంతో పాటు రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరను చెల్లిస్తామని చెప్పిను వరిధాన్య కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకవచ్చి నెలరోజులు గడుసు_న్న ఒక్కగింజకూడ కొనుగోలు చేయలేదని రైతులు ఆందోళనకు దిగటంతో పాటు వారి పండించిన వరిధాన్యాన్ని రోడ్డుపైన పోసి దగ్ధం చేశారు. శుక్రవారం మంథని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ని వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు పోసిన వరిధాన్యాన్ని నెలరోజులుకావస్తున్నను అధికారులు కొనుగోలు చేయటం లేదని దీనితో వర్షానికి ధాన్యాం కొట్టుకపోగా ఉన్నదాన్యం మొలకెత్తి బరువుతగ్గి అన్నివిధాఉగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పాటు



ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు 2కిలోలు అదనంగా కోత పెట్టడటంతో రైతులు విసిగిపోయి మంథని - పెద్దపల్లి ప్రధానరహదారిపైన వరిధాన్యంపోసి నిప్పుపెట్టడంతో పాటు రోడ్డుపైన భైఠాయించి ఆందోళన చేశారు. ప్రభుత్వం చెప్పిన మాటలు విని కొనుగోలు కేంద్రంలో వరిధాన్యం పోస్తే నెలరోజులైన కాంటాపెట్టకపోవటం ఏమిటని వారు ప్రశ్నించారు. కాంటాపెట్టే వారికి 2కిలోలు అదనంగా కట్ చేస్తున్నారని అంతేకాకుండా మిల్లర్లు మరో 3కిలోలు తరుగు తీసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాన్ని దోచుకుంటున్న మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులపైన ఉన్నతాదికారులుచర్యలు తీసుకోవాలని వెంటనే కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి వారు డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. రైతుల ఆందోలన ఉద్రుతం కావటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంథని తాహసీల్దార బండ ప్రకాశ్ సంఘటన స్తలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతులుచెప్పిన సమస్యలను విన్న తాహసీల్దార్ అక్కడి నుండి ఉన్నతాదికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే ధాన్యం తరలించానికి లారీలను ఏర్పాటు చేసేవిధంగా చూశారు. లారీల కొరత సృష్టించటానికి లారీల అసోషియేషన్ కారణమని రైతులు పేర్కొన్నారు. త్వరితగతిన లారీలను తీసుక రావటానికి చర్యలు తీసుకుంటామని తాహసీల్దార్ రైతులకు హామి ఇచ్చారు. ఆయన వెంట ఆర్‌ఐ రాజబాబు, ఎస్సై వెంకటేశ్వర్ ఉన్నారు. దాదాపు గంటసేపు ప్రధానరహదారిపైన ఆందోళన చేయటంతో ఈరోడ్డుపైన వాహానాలు కిలోమీటర్లదూంర నిలిచిపోయాయి. ఈ అందోళన కార్యక్రమంలో రైతులతో పాటు జిల్లా కాంగ్రెస కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరక్టర్ రావింకటి సతీష్, ఎరుకల ప్రవీణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం జిల్లా స్థాయిలో వ్యవసాయ శాఖ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శ్రీనాథ్ (7288894148), టిఎస్ఎస్‌ఓసిఎ సీడ్ సర్టిఫికేషన్ అధికారి జి.కుమార్ (7288879672, 9908072151), పోలీసు శాఖ నుంచి ఎఎస్ఐ వి.రవీందర్ (9290068636)లతో జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలపై వివరాలను టాస్క్‌ఫోర్స్ బృందాలకు ఫోన్ ద్వారా తెలియజేయాలని, జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణ కోసం ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, రవాణా వాహనాలు, గోడౌన్లు, డీలర్ల షాపులలో తనిఖీలు నిర్వహిస్తూ



లైసెన్స్ లేకుండా విక్రయించే వారిపై కేసులు బుక్ చేయాలని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో హెచ్‌టి పత్తి విత్తనాలు, ఇతర నకిలీ విత్తనాలు నియంత్రించి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందే విధంగా పకటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాకు సంబంధించి యువ ఉత్సవ్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. యువ ఉత్సవ్ జిల్లా స్థాయి కార్యక్రమం జూన్ 2023లో నిర్వహిస్తామని, ఆసక్తి కలిగిన యువతీ, యువకులు నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ కార్యాలయం 0878-2243604, 9177329258 నెంబర్లలో సంప్రదించి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి యువ ఉత్సవంలో 15 నుంచి 29 సంవత్సరాల లోపు యువతీ, యువకులు పాల్గొని, కవిత్వం, పెయింటింగ్, మొబైల్ ఫొటో గ్రఫీ, ఉపన్యాస పోటీలు, గ్రూప్, సాంస్కృతిక పోటీలు నిర్వహించబడుతాయని తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీ స్థాయిలో నగదు బహుమతులుంటాయని తెలిపారు. యువ ఉత్సవ్ పోటీలలో పాల్గొనే వారు లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి వెంకట మాధవ రావు,



నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్ రాంబాబు, ఎన్నికల డిటి ప్రవీణ్ తదితరులున్నారు.

# మెరిట్ జాబితాపై అభ్యంతరాలను మే 23లోగా తెలియజేయాలి

**- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్**
**డాక్టర్ కె.శ్రీధర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి రూపొందించిన మెరిట్ జాబితాలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే మే 23 సాయంత్రం 5గంటల లోగా తెలియజేయాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో గల తెలంగాణ డయాగ్నోస్టిక్ డిస్ట్రిక్ హబ్‌లో ఖాళీగా ఉన్న పోస్టులు, జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న సిఇల్ అసిస్టెంట్, సర్జన్ స్పెషలిస్ట్ (జనరల్ మెడిసిన్), సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల తాత్కలిక ప్రతిపాదన భర్తీ కోసం ఏప్రిల్ 20న నోటిఫికేషన్ విడుదల చేసి మే 17న ఇంటర్వ్యూ నిర్వహించామని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన చేసిన అభ్యర్థుల జాబితాను మే 20న ఉదయం 11గంటలకు జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయం, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి నోటీసు బోర్డుపై, జిల్లా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని అన్నారు. మెరిట్ జాబితా పట్ల ఏమైనా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో మే 23 సాయంత్రం 5గంటల లోగా తెలియజేయాలని, తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలుండవని తెలిపారు.




# అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని విఎల్‌జి మల్లేశం పెట్రోల్ బంకర్‌లో అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అగ్ని మాపక అధికారి దేవనంది శ్రీనివాస్, అగ్నిమాపకులు బి.శ్రావణ్ కుమార్, సంబంధిత అధికారులున్నారు.

# ఈవోను సస్పెండ్ చేయాలని వార్డు సభ్యుని నిరాహార దీక్ష

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ ఈవో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, అధికార పార్టీ సర్పంచ్ గాండ్ల సుమతి చేపడుతున్న అక్రమ ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపిస్తూ... ఈవోను రాజును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనగా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పాలక వర్గ సభ్యుడు తొమ్మిదవ వార్డు మెంబర్ బుర్ర రాములు గౌడ్ శుక్రవారం ఒక రోజు నిరాహార దీక్షకు దిగారు. దీంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో అదే వీధిలో నిర్మాణం చేపట్టిన వారిని సెట్ బ్యాక్ లేదని నోటీసులు జారీ చేసినప్పుడు వారికి పాటించిన నియమ, నిబంధనలు అధికార పార్టీ సర్పంచ్‌కు వర్తించవా అని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణం కాకపోతే రాత్రికి రాత్రే స్లాబ్ నిర్మాణ పనులు ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని, ఈవోకు, మండల అధికారులకు ఫోన్ చేస్తే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఈవోను వెంటనే సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా బుర్ర రాములు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఈవోను వివరణ కోరగా, అలాంటిదేమీ లేదని, నియమ, నిబంధనల ప్రకారమే నిర్మాణం ఉందని తెలిపారు.

# రాళ్లపేటలో భూసార పరీక్షలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



జిల్లెల్ల, సిరిసిల్ల వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమైన రాళ్లపేటలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు రైతులు వ్యవసాయ పొలాల నుండి మట్టిని సేకరించి శుక్రవారం భూసార పరీక్షలు చేశారు. ఈ మేరకు గ్రామంలోని పొలాల మట్టిని విశ్లేషించి భూసార పరీక్ష ఫలితాలను, వారి క్షేత్రం యొక్క హెల్త్ కార్డును రైతులకు అందించనున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ భారతి మాట్లాడుతూ రైతులందరూ భూసార పరీక్షలను తప్పనిసరిగా చేసుకొని హెల్త్ కార్డుల ప్రకారం సూచించిన ఎరువులను వాడాలని కోరారు. అనంతరం డాక్టర్ మాధవి, డాక్టర్ సంపత్ కుమార్‌లు రైతులకు భూసార పరీక్షలకు మట్టిని తీసే పద్ధతులను నేరుగా రైతులకు వివరించి భూసార పరీక్ష ఉపయోగాలు తెలియజేశారు. రైతులకు జీలుగు, జనుము విత్తనాలను అందించి పచ్చి రొట్ట ఎరువులను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్శరాములు, రైతులు దశరథ్, మల్లయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా ఎదగాలి

**- ఎంపీపీ పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** ఆయిల్ ఫామ్‌తో రైతులు ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ పడగల మానస అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో క్లస్టర్ పరిధిలో గల గ్రామాల రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ఎంపీపీ పడగల మానస ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వరిపంటకు ప్రత్యామ్నాయంగా రైతులు ఆయిల్ ఫామ్‌ను సాగుచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజు చేయాలనే సంకల్పంతో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా, గ్రామాల వారీగా వరిధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేసి రైతును ఆదుకునే దిశగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్‌ను సాగు చేసే రైతులకు సబ్సీడీ మొక్కలు అందిస్తూ, సబ్సీడీపై డ్రిప్, ఇరిగేషన్ సిస్టం ఎస్సీ రైతులకు 100 శాతం, బీసీ రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సీడీపై అందిస్తుందని అన్నారు. ఒక ఎకరా సాగుపై ప్రభుత్వం పంట వచ్చేవరకు 4200 రైతు ఖాతాలో జమ చేస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం క్లస్టర్ పరిధిలో ఆయిల్ ఫామ్‌ను సాగుచేసిన చీర్లవంచ గ్రామానికి చెందిన



నాయిని పాపారావును ఘనంగా సత్కరించారు. అలాగే సబ్సీడీపై 65 శాతం రాయితీతో పచ్చిరొట్ట(జీలుగు) విత్తనాలను ప్రజాప్రతినిధులతో కలిసి రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, చింతలతాన సర్పంచ్ ఈసరి ఉమ రాజు, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ స్రవంతి, ఏఈవో కర్ణాకర్, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, వివిధ గ్రామాల రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

**- ఎఐటియు జిల్లా నాయకులు సోమ నాగరాజు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘం జిల్లా నాయకులు సోమ నాగరాజు అన్నారు. తంగళపల్లి మండలం లోని బస్వాపూర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్రం ఉత్తమ గ్రామపంచాయతీలను 20 ప్రకటిస్తే వాటిలో తెలంగాణ రాష్ట్రం నుండే 19 ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ప్రకటించబడ్డాయని పేర్కొన్నారు. కార్మికుల కృషి ఫలితంగానే ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎన్నుకోబడ్డాయన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని వాపోయారు. కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. గ్రామాలు విస్తరిస్తున్నా సిబ్బందిని పెంచకపోవడం, పనిభారం మోపడం, నెల జీతాలు కూడా ఇవ్వకపోవడం చాలా హేయమైన చర్య అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామపంచాయతీ కార్మికుల



వేతనాలు పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చి ఇప్పటివరకు హామీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కార్మికులందరినీ సంఘటితం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి లక్ష్మణ్, రామస్వామి, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు

**-నిర్మానుష్యంగా చందుర్తి మండల కేంద్రం**



**చందుర్తి, ప్రభాతవార్త :** భానుడి ప్రతాపానికి చందుర్తి మండల కేంద్రం జన సందడి లేక నిర్మానుష్యంగా మారింది. గత వారం రోజులుగా జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా చందుర్తిలో ఎండవేడిమికి బస్టాండ్ ప్రాంతం శుక్రవారం నిర్మానుష్యంగా మారింది. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు జనాలు లేక వెలవెలబోతున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతుండగా ప్రజలు మధ్యాహ్నం 12 గంటలు దాటిందంటే బయటకు రావడం లేదు. ఎండవేడిమికి తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు కూడా తగ్గుముఖం పట్టాయి. శక్రవారం రెండు మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఏదేమైనా ఎండ ప్రభావం వ్యాపారరంగంపై కూడా ప్రభావం చూపిస్తుంది.

## కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్**



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో కంటి చూపు సమస్యలు ఉన్నవారి కోసం రాష్ట్ర సిఎం కేసీఆర్ ముందు చూపుతో గ్రామ గ్రామాన ఉచిత కంటి వెలుగు క్యాంపులను ఏర్పాటు చేశారని ప్రజలు కంటి సమస్య ఉన్నవారు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ డాక్టర్స్ చక్రధర్ రెడ్డి, సిహెచ్ఓ రవీందర్, వార్డు సభ్యులు మల్లారెడ్డి, సతీష్ రెడ్డి, అంబాల సమ్మక్క, తిప్పారపు కృష్ణ, ఏఎన్ఎం ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్ రమ, గ్రామస్థులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిలుక అంజిబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఆయిల్ ఫామ్‌పై దృష్టిసారించి అధిక దిగుబడులు పొందాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆయిల్ ఫామ్‌తోనే సాధ్యమన్నారు. ఆయిల్ ఫామ్ క్లస్టర్ అధికారి శేఖర్ ఆయిల్ ఫామ్ సబ్సీడీని రైతులకు వివరించారు. ఎస్సీ ఎస్టీలకు 100 శాతం సబ్సీడీ, బీసీలకు 90 శాతం, ఓసీలకు 80 శాతం సబ్సీడీపై యూనిట్లు అందజేస్తామన్నారు. ఎకరానికి 50 మొక్కలు అవసరం ఉంటాయని సబ్సీడీ పోను రైతులు వెయ్యి రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చిన సర్పంచ్ అంజిబాబును అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి దీపిక, రైతుబంధు సమితి ప్రతినిధులు బొప్ప వెంకన్న, సంటి బాపురావు, క్లస్టర్ పరిధిలోని తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లి, నర్సింగాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. తంగళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో కాంగ్రెస్ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ యువజన ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టే దిశగా కష్టపడి పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ ప్రజల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, జిల్లా హ్యూమన్ రైట్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్‌గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అనంతపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సింగిల్విండో డైరెక్టర్ పుల్కం లచ్చయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకడులు వెంకటేశం, మెరుపుల పర్శరాంగౌడ్, ఐతం శ్రీనివాస్, మహేష్, తొట్ల మల్లేశం, రాజయ్య, శ్రీవర్ధన్, రాయమల్లు, ఐతం భూమయ్య, వంశీ, శ్రీవర్ధన్ పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త:
విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని మండల విద్యాధికారి అంబటివేణుకుమార్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మధర్ థెరిస్సా ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో వేసవి సెలవుల సందర్బంగా విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే విద్యపై అభిరుచిని పెంచుకుంటే జ్ఞాపకశక్తి పెరగడంతోపాటు సమాజంలో అన్ని వ్యవస్థలపై అవగాహన కలుగుతుందని అన్నారు. వేసవి సెలవులను వృదా పోనివ్వకుండా సమ్మర్ క్యాంపు నిర్వహించిన సెయింట్ మధర్ థెరిస్సా యాజమాన్యాన్ని ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల అభివృద్దికి తల్లిదండ్రులు సహాకారం తప్పకుండా అవసరమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు యోగ కరాటే తదితర రంగాలలో రాణించాలని అన్నారు. పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో 60 మంది విద్యార్థులు నెలరోజుల పాటు ఉచిత శిక్షణ పొందారని అన్నారు. విద్యార్థులకు గణితంపై,




ఇంగ్లీష్‌పై సాంస్కృతిక కార్యక్రమాలపై శిక్షణ పొందిన ఉపాధ్యాయులతోని సమ్మర్ క్యాంపు నిర్వహించినమని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించిన సూచనల మేరకు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుర్మాచలం రత్నాకర్, పలువురు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్‌ను పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ ఉపాధ్యాయ వర్గం ఘనంగా సన్మానించారు.

# ఉపాధి హామీ కూలీలకు రాగిజావ పంపిణి



రామడుగు ప్రభాతవార్త:
మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత ఎకు ్కవగా ఉండి దాహంతో కూలీలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా గోపాల్‌రావుపేట ఫిల్డ్ అసిస్టెంట్ రాజు శ్రీ లక్ష్మి నరసింహా స్వామి స్వచ్ఛంద సేవా సమితి గోపాల్‌రావుపేట వారికి సమాచారం అందించగా వెంటనే స్పందించిన స్వచ్ఛంద సేవా సమితి వారు చల్లని గ్లుకోజ్ వాటర్‌తోపాటు జావా సుమారు 150 మంది ఉపాధి హామీ కూలీలకు పంపిణి చేశారు. ఈ సందర్బంగా శ్రీలక్ష్మి నరసింహా స్వామి స్వచ్ఛంద సేవ సమితి అద్యక్షులు దాసరి కనుకయ్య, జనరల్ సెక్రటరీ దాసరి రవి శాస్త్రీ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా ఉపాధిహామీ కూలీలు తమకు రక్షణగా తెల్లని టవల్ తలకు చెవులకు కట్టుకుని ప్రతి 20 నుండి 30 నిమిషాలకు ఒకసారి గ్లూకోజ్ కలిపిన చల్లని నీరు ఎక్కువ తాగుతూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి నరసింహా స్వామి స్వచ్ఛంద సేవా సమితి కోశాధికారి దాసరి మహేష్, జాయింట్ సెక్రటరి వడ్లూరి సిద్దు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ దాసరి సంపత్, తడగొండ మల్లేశం, స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు సిపెల్లి సురేందర్, ఆరెల్లి రాజశేఖర్, సీపెల్లి మధు, బారీ సంఖ్యలో ఉపాధీ హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో ప్రత్యేక పారిశుద్య నిర్వహణలు



చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని 1వ వార్డు, 2వ వార్డులలో ప్రత్యేక పారిశుద్య నిర్వహణ పనులను చెపట్టారు. ఈ మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ 1వ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్, 2వ వార్డు కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రత్యేక పారిశుద్య నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1వ, 2వ వార్డులలో ఉన్నపారిశుద్య పనులను చెపట్టారు. అనంతరం ఇండ్ల పరిసర ప్రాంతాలలో గల పిచ్చి మొక్కలను మట్టి కుప్పలను బ్లెడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, ఇంచార్జీ సానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ. అంజయ్య, జూనియర్ సహాయకులు పి. రవిందర్, ఎన్. రాజయ్య, ఇంచార్జీ సానిటరీ సూపర్‌వైజర్ ఆర్. కొమురయ్య, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రెడ్ సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దాం

**- సిఐటియు జిల్లా కార్యదర్శి గణేష్**



మంథని రూరల్ - ప్రభాతవార్త
దక్షణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తెలంగాణ సాయుదపోరాట యోదుడు పుచ్చలపల్లి సుందరయ్య పేదవర్గాల కోసం ఎంతో సేవచేశాడని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సందరయ్య వర్దంతి సందర్బంగా మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో ఉపాధిహామి పనులు చేస్తున్న కూలీలవద్ద ఆయన వర్దంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవర్గాల వారి ఉపాధికోసం సుందరయ్య ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని రెడ్డి కులంలో జన్మించినను పేదవారిని కలుసుకోవటానికి రెడ్డి అనే పదాన్ని పేరునుండి తొలగించిన మహానీయుడన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి కార్మికుల హక్కుల కోసం పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించాడన్నారు. తెలంగాణ సాయుద పోరాటం ద్వార రజాకారులపైన పోరాటం చేసి 40వేల ఎకరాల భూమిని పేద ప్రజానీకానికి పంపిణీ చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిలా ్ల ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్, కూలీలు నాగలక్ష్మి, చంద్రయ్య, వెంకటి, పద్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జన ఆరోగ్య సమితి కమిటి సమావేశం



చొప్పదండి ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ నందు జన ఆరోగ్య సమితి ఏర్పాటు చేసి వ్యవస్థాపక మొదటి జాయింట్ ఆక్షన్ కమిటి మొదటి సమావేశం ఎంపిపి చిలుక రవీందర్ అద్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై చాలా శ్రద్ద వహిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి బాద్యతలు అప్పగించిందని ముఖ్యంగా ఆరోగ్య మహిళ ఆరోగ్య లక్ష్మి కంటి వెలుగు ఎన్నో ప్రముఖమైన కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో మహిళలు సర్వరోగ నివారణకై పరీక్షించి వారికి పరిష్కారం సూచిస్తుందని అన్నారు. కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో గర్బిణులకు సుఖవంతమైన ప్రసవం ఆహారం, నాణ్యమైన మందులు అందజేస్తూ గర్భిణీ స్త్రీలను ప్రభుత్వం గౌరవిస్తూ త్వరలో న్యూట్రీషన్ కిట్ అందజేస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జన ఆరోగ్య సమితి కమిటి ప్రతినెల మూడవ శుక్రవారం ఉదయం పదిగంటలకు కమ్యూనీటి హెల్త్ సెంటర్ చొప్పదండి నందు నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కమిటి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆదేశించారు. జన ఆరోగ్య సమితి కమిటి ఆవిర్బావ సమావేశానికి డిప్యూటి డిఎంహెచ్ఒ జువేరియా, మెడికల్ ఆఫీసర్ రమాదేవి, రాజేష్, ఆయుర్వేదిక్ డాక్టర్లు ప్రేమ్‌సాగర్, రమణరావు, సిహెచ్ఒ ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ప్రపంచ మేదావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**- పార్లమెంట్ నూతన భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి**

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



గంగాధరప్రభాతవార్త:
గంగాధర మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ప్రపంచ మేదావి డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ మేదావి డా.బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంబేద్కర్ పెట్టిన బిక్ష అని అన్నారు. పార్లమెంట్ నూతన భవానికి అంబేద్కర్ పెట్టాలని కోరారు. దేశానియ ఆస్తి యువత, యువత సన్మార్గంలో నడిచి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా 125 అడుగుల బారీ విగ్రహాన్ని మన రాజదానిలో ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ లోకిని ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు ద్యావ మదుసూదన్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు జివితాంతం రుణపడి ఉంటాం

గంగాధర ప్రభాతవార్త:
విఆర్ఏలను రెగ్యులరైజ్ చేయాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నో రోజుల నుండి కలలు కంటున్న విఆర్ఎలను క్యాబినెట్ మీటింగ్‌లో రెగ్యూలరైజ్ చేయడంతో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు గంగాధర మండల విఆర్ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

# నాయిబ్రాహ్మణ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం హర్షనీయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల నాయి బ్రాహ్మణ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం హర్షనీయమని నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు నాగపూరి సాయితేజ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జెయం ఫంక్షన్ హాల్‌లో నాయి బ్రాహ్మణుల సమావేశంలో కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ నిర్వాహకులు తొలిచుక్క శ్యాంకుమార్ మండలంలోని నాయి బ్రాహ్మణుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం పట్ల ఆయనను నాయి బ్రామ్మణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్యాం కుమార్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి తన వంతు సహాయ



సహకారాలు అందిస్తానని అన్నారు. ఆశ్రమం నిర్వహణతో పాటు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమంలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగపురి శ్రీహరి, వెంకటేశం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పరుగుల వీరుడు అంబోజు అనిల్‌కు ఎమ్మెల్యే ఘనసన్మానం

భువనగిరి, ప్రభాతవార్త :

ఇటీవల దక్షిణ కొరియా దేశంలో జరిగిన ఏషియన్ ఫసిఫిక్ మాస్టర్ క్రీడలలో ఇండియా తరుపున పాల్గొని బంగారు, కాంస్య పథకాలను సాధించిన పరుగుల వీరుడు అంబోజు అనిల్‌ను ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి అభినందించారు. పట్టణానికి చెందిన ఏఆర్‌హెచ్‌సీ అంబోజు అనిల్ 2వేల మీటర్ల పందెంలో పాల్గొని స్వర్ణ పథకం, 800ల మీటర్ల పరుగు పందెంలో పాల్గొని కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. క్రీడాకారులను ప్రోత్స హించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కావాల్సి న నిదులను కేటాయించడం జరిగిందన్నారు. భువనగిరి పట్టణంలో కళాశాల మైదానాన్ని అన్ని రకాల క్రీడాకారులు ఆడుకోవడానికి వారి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇండోర్ స్టేడియాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యువ క్రీడాకారులంతా అంబోజు అనిల్‌ను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర, దేశ అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రానికి దేశానికే మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్,



మున్సి పల్ వైస్ చైర్మన్ చింతల క్రిష్ణయ్య, నాయకులు బొమ్మ గోపి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చింతపల్లి,19మే,ప్రభాతవార్త:



గురువారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో విఆర్‌ఏలను రెగ్యులర్ చేస్తూ నిర్ణయించడం జరిగింది. ఈ నిర్ణయానికి హర్షంవ్యక్తం చేస్తూ విఆర్‌ఏలు శుక్రవారం చింతపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులకంటి వీరయ్య, కొప్పెర శివ, రమేష్, పాలగోని కృష్ణ, కవిత, శాంతమ్మ, సోప్పర శ్రీను, అంజయ్య, సంధ్య, నారిమ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు క్షమాపణ చెప్పాలని నిరసన

భువనగిరి ప్రభాతవార్త :




గొల్ల కురుములను మంత్రి తలసాని యాదవ్‌ను తెలంగాణ రైతన్న కించపరిచే విధంగా మాట్లాడి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో గొల్ల కురుమలు ధర్నా నిర్వహించారు. గొల్ల కురుముల జేఏసీ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన అయోధ్యయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదవ కురుమ సంఘాలు నాయకులు కడారి అంజయ్య, తోట్ల స్వామి, బీరు మల్లయ్య, శక్తి బాలయ్య, తలబోయిన గణేశాయ, కోనపురం కవిత, నక్కల చిరంజీవియాదవ్, పుట్ట వీరేశ్‌యాదవ్, గుండెబోయని సురేష్, కడారి పరమేష్, శ్రీను, సతీష్, సత్యనారాయణ, రేకల శ్రీను, చిందం మల్లికార్జున్, గోస శ్రీనివాస్, గుండెబోయిన నరసింహా, రాసాల ఐలయ్య, శిరబోయిన వెంకటేష్, కొత్తపల్లి ఆనంద్, అశోక్, సోము రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాధరి కిషోర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బందెల శ్రీను

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీ భవన నిర్మాణ అద్యక్షులుగా బందెల శ్రీనును నియమితులైన సందర్భంగా శుక్రవారం తుంగతుర్తి శాసనసభ్యులు గాధరి కిషోర్‌కుమార్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాధరి కిషోర్ మాట్లాడుతూ .. ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. అ ధ్యక్షుని పదవిని వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందయ్య ఆశయాలను సాధించాలి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. సుందరయ్య ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడని, స్వాతంత్ర్య సమర యోధుడని, కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడని, సహచరులు సుందరయ్యను కామ్రేడ్ పిఎస్ అని పిలిచేవారన్నారు. తెలంగాణ ప్రజల పోరాటం- దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుధీర్ఘ కాలం పనిచేశాడు. ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడని అన్నారు. అదేవిధంగా కూరెళ్ల, పర్రెళ్ల గ్రామాలలో వర్ధంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధదన్, వి.గోపాల్‌రెడ్డి, గుండబోయిన స్వామి, రాంరెడ్డి, తుమ్మలగూడెం యాదయ్య, భాషబోయిన రాములు, బండ బీరయ్య, భాషబోయిన బుగ్గయ్య, స్వామి, యాదిరెడ్డి, నాగయ్య, రమేష్, అంజయ్య, నర్సింహ, ఆగయ్య, లక్ష్మమ్మ, అంజమ్మ గోపాల్, స్వామి, సత్తయ్య, బిక్షం, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల, విత్తనాల దుకాణాలు తనిఖీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



రాచకొండ పోలీసు కమీషనరేట్ ఆదేశాల మేరకు మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను స్థానిక ఎస్సై డీ.నాగరాజు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నకిలీ విత్తనాలు, కలుపు మందులు, నకిలీ ఎరువులను విక్రయించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు అన్నారు. అనంతరం మండలంలోని రాఘవపురంలో పోలీసు కళాజాత బృందంచే ఈ చైన్ దొంగతనాలు, ఇండ్లల్లో దొంగతనాలు గురించి, ప్రజలు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొండ కమలమ్మ, ఎస్సై బీ.నాగరాజు, పోలీసు బృందం ఉన్నారు.

# రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు ప్రభాతవార్త:

ఈనెల 22వ తేదీన భువనగిరిలో జరగబోయే రెడ్డి ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలని కోరుతూ మోత్కూరు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కరపత్రం, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్‌రెడ్డి సంఘం అధ్యక్షులు లింగాల జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసాంతమని మాటిచ్చి ఇంతవరకు నెరవేర్చనందున రెడ్డి కార్పొరేషన్ సాధన కోసం ఏర్పాటు చేసిన రెడ్ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని రెడ్డిలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సోమిరెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, కొంతం యాకుబ్‌రెడ్డి, యానాల దామోదర్‌రెడ్డి, సోలిపురం చంద్రారెడ్డి, ముప్ప



వెంకట్‌రెడ్డి, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, పైళ్ల నర్సి రెడ్డి, చల్లా వెంకట్‌రెడ్డి, జక్కా మోహన్‌రెడ్డి, ముప్ప మల్లారెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వేమల్‌రెడ్డి, బద్దం ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పెద్దపల్లి నూతన దేవాలయ నిర్మాణ నిర్వహణ కమిటీ కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో సమావేశం నిర్వహించి, విశ్వబ్రాహ్మణ దాయి సంఘాల సభ్యుల సమక్షంలో నూతన కమిటీని, కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్ట సదానందం, ప్రధాన కార్యదర్శిగా ఎర్రోజు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కాసర్ల నర్సింహచారి, అబ్బోజు కోటయ్య చారి, బ్రహ్మణపల్లి సత్యనారాయణ, కాసర్ల శ్రీనివాస్, సంగెం పాపయ్య, నాగుల మల్యాల నర్సింహ చారి, సహాయ కార్యదర్శులుగా గొల్లపల్లి రమేష్, బొజ్జ ప్రకాశం, అమలాపురం శ్రీనివాస్, అలుబోజు మునీందర్, శ్రీరామోజు రాజు, ప్రచార కార్యదర్శులుగా ఎర్రోజు వేణుగోపాల్, బెజ్జంకి నరేష్, విశ్వకర్మ, గౌరవ సలహాదారులుగా కందుకూరి పూర్ణచారి, రంగు శ్రీనివాస్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా సిరికొండ వేణుగోపాల్, కట్ట రమేష్, నూతి నర్సింహ చారి, దేవరకొండ రాజు, దేవరకొండ వెంకటేష్, విజయగిరి వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా కందుకూరి ఈశ్వరచారి, ఈశ్వరోజు నీలయ్య, అలువోజు నరసింహాచారి, భీమోజు మొండయ్య, రామగిరి రాజమౌళి, కోటగిరి వేణు, మాధవచారి, గర్రెపల్లి సంపత్, దురిశెట్టి శ్రీనివాస్, కుమారస్వామి, బెజ్జంకి రవి, నాగుల మల్యాల వీరాచారి, సీపల్లి శ్రీనివాస్ చారి, న్యాయసలహాదారులుగా కోటగిరి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం



**ధర్మపురి,ప్రభాతవార్త :** భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహా స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీయమధర్మరాజు దేవాలయంలో శుక్రవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు, వేద పండితులు మన్యసూక్తం, ఆయుష్యసూక్తంతో అభిషేకం, ఆయుష్య హోమం హారతి మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో యమధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బుగ్గారం ఎంపిటిసి బాధినేని రాజేంధర్, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బంది, హోంగార్డులు, వారి కుటుంబాల సంక్షేమం దృష్ట్యా ఇండియన్ మెడికల్ కౌన్సిల్, సన్‌షైన్ హాస్పిటల్ సహకారంతో కరీంనగర్ సన్‌షైన్ హాస్పిటల్‌లో రేపటి నుండి ఉచిత గుండె, ఆర్థో వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అధికారులు సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. శుక్రవారం హెల్త్ శిబిరంకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ దినచర్య జీవన విధానం మిగతా వారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగాను మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బంది, హోంగార్డ్స్‌కు ఉచిత గుండె, ఆర్థో వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి ఒప్పుకున్న సన్‌షైన్ హాస్పిటల్ యాజమాన్యానికి ఇండయన్ మెడికల్ కౌన్సిల్ వారికి ఎస్పీ కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సన్‌షైన్ హాస్పిటల్ కరీంనగర్, పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రకాష్, జిల్లా ఐయంఎ అధ్యక్షులు డా. తాటిపాముల సురేష్‌కుమార్, సన్‌షైన్ హాస్పిటల్ డా. అజయ్‌రెడ్డి, రాజగోపాల్‌చారి పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన విఆర్‌ఏలు



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం తహాశీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏ లు మండల సంఘం ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు వెలిశాల మల్లయ్య మాట్లాడుతూ.... శాంతియుతంగా విఆర్ఏల సమస్యలపై చేపట్టిన నిరవధిక సమ్మెకు గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విఆర్ఏ లకు పే స్కేల్ ప్రకటించడంతో విఆర్ఏ లు శుక్రవారం తహాశీల్దార్ కార్యాలయం ముందు సిఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల సంఘం మండల జనరల్ సెక్రటరీ తాళ్ళపల్లి రాజయ్య, విఆర్ఏ లు రాపల్లి శ్రీనివాస్, ఎస్. భాస్కర్, రాజ్ కుమార్, పోతుల స్వామి, పెర్క రామస్వామి, అనిత, సృజన, వీరన్న, రాములు, సురేందర్, గాజుల లక్ష్మణ్, రవీందర్, కొమురయ్య తదితర విఆర్ఏలు పాల్గొన్నారు.

# ఓదెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**- ఎక్కువ తూకం వేసి రైతుల పొట్ట కొడుతున్న ప్రభుత్వం**

**- మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు**



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు విజయ రమణా రావు సందర్శించారు. రైతుల సమస్యలు తెలుసుకుని, డిఎస్ఓ తో ఫోన్ కాల్ లో మాట్లాడి వారి సమస్యలను వివరించి పరిష్కారం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ..... ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు ట్రక్ షీట్ ఇవ్వాలి, త్వరితగతిన వడ్లు కొనుగోలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రైతుల పట్ల మోసపూరితంగా వ్యవహరిస్తున్నారని, స్థానిక జిల్లా మంత్రి, నోడల్ అధికారి ఎక్కడ ఉన్నాడో ఎవరికి తెలియదని, ప్రభుత్వ ఒప్పదం ప్రకారం ఒక బస్తా 40 కిలోల 750 గ్రాములు తూకం వేయాల్సి ఉండగా 42, 43 కిలోలు తూకం వేసి రైతుల పొట్టలను కొడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే జిల్లా యంత్రాంగం రైస్ మిల్లర్స్ అందరూ కలిసి రైతులను మోసం చేస్తున్నారు. ధాన్యం రైస్ మిల్లర్స్ కి పోయాక క్వింటాల్ కి 2 నుండి 3 కిలోలు తూకం వేసి కటింగ్ ల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఓదెల మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలోని రైతులు వడ్లు పోసి 30 రోజులు అయినా కొనుగోలు చేయడం లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వడ్లలో తేమ శాతం వచ్చిన కూడా కొనుగోలు విషయంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రైతులను పట్టించుకోకుండా రైతులను మభ్యపెడుతూ వడ్లు కొనుగోలు విషయంలో ఇబ్బందులు పెడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వడ్లు తడిచిన, మొలకెత్తిన, రంగుమారిన, ముక్క వచ్చిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని సిఎం అన్నారు. అలాగే పౌర సరఫరాల శాఖ మంత్రి, పౌర సరఫరాల శాఖ చైర్మన్ రవీందర్ సింగ్ రైతులకు ఇబ్బందులు రాకుండా చూసుకుంటాం అని అన్నారు. కాని క్షేత్ర స్థాయిలో వారి మాటలు అమలు కాకపోగా ఉత్తమాటలుగా మిగిలిపోయాయని వారన్నారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అందరూ కలిసి రైతులను మోసం చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. తూకం వేసి పదిరోజుల గడుస్తున్న కొనుగోలు సెంటర్‌కు లారీలు రాక రైస్ మిల్లు షార్ట్ వచ్చిందని అదనంగా రైతులపై భారం వేస్తున్న ఎమ్మెల్యేకు పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని రైతులు పండించిన పంటను వెను వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని, రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసేంత వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, పెద్దపల్లి అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాగపురి రవి, బోడకుంట శంకర్, సంతోష్, శంకర్, రాజయ్య, భాస్కర్ రెడ్డి, రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం, వీరయ్య, కుమారస్వామి, సంతోష్, వెంకటేశ్వర్లు, సదానందం, ఐలయ్య, నర్సింగ్, వినయ్ సాగర్ రెడ్డి, శ్రీనివాస్, రాజయ్య, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా తెదేప నియోజకవర్గ ఇంచార్జ్ నియామకంపై హర్షం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా తెదేప నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఆవునూరి దయాకర్‌రావు నియామకం పట్ల గంభీరావుపేట మండల తెదేప నాయులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఇంచార్జ్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషిచేయాలని వారు కోరారు. రానున్న ఎన్నకల్లో టిడిపి నుండి అభ్యర్థులను నిలబెట్టి గెలిపించాలన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో తెదేప నాయకులు ఎల్లె బాలకృష్ణ, భార రాంచంద్రం, గూడెపు రవి, కార్తీక్, మోకినపల్లి దేవయ్య, వీరబత్తిని రాజేశం, జీవన్, సత్తయ్యచారి, మొగులాల శ్రీనివాస్‌గౌడ్, ఎండి. బాబర్‌లు ఉన్నారు.

# ట్రైసైకిల్ అందజేత

**గోదావరిఖని, ప్రభాతవార్త:** నిరుపేద కళాకారుడు జనగామ లింగయ్య అనారోగ్యంతో స్వతాహా నడవలేకపోవడంతో గోదావరిఖని సీనియర్ నాయకుడు గుమ్మడి కుమారస్వామి సూచనతో శరత్ ప్రసాద్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్ కె. శరత్ బాబు కూతురు కెఆర్. సంజూల సహకారంతో శుక్రవారం ట్రైసైకిల్‌ను రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కజాంపురం రాజేందర్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు బంక రామస్వామి, డి. లక్ష్మారెడ్డి తదితరులున్నారు.



# గంభీరావుపేటలో జియో 5జి సేవలు ప్రారంభం



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** గంభీరావుపేట మండల కేంద్రంలో జియో 5జి సేవలను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు శుక్రవారం ప్రారంభించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మొట్టమొదటగా ఈ సేవలను ప్రారంభించగా అనంతరం ఇక్కడనే ఈ సేవలు అందుబాటులోకి వచ్చినట్లుగా బ్రాంచి మేనేజర్ రాజేంద్రకుమార్ తెలిపారు. ఈ సేవలను ప్రతి ఒక్క వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేట్‌వర్క్ మేనేజర్ శ్రీనివాస్, సేల్స్‌మేనేజర్ క్రాంతికుమార్, లతో పాటు సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధన లను పకడ్బందీగా పాటిస్తూ కట్టుదిట్టంగా ఓటరు జాబితా రూపకల్పన

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ నిబంధనలను పకడ్బందీగా పాటిస్తూ, కట్టుదిట్టంగా ఓటరు జాబితా తయారు చేసామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా, ఎఫ్ఎల్‌సి, ఈవిఎం, వివి ప్యాట్ ధ్రువీకరణ తదితర అంశాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో జరిగే ప్రతి చిన్న మార్పు రాజకీయ పార్టీలకు తెలియజేస్తున్నామని, అభ్యంతరాలుంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 834 పోలింగ్ కేంద్రాలున్నాయని, మొత్తం 6లక్షల 66వేల 503 మంది ఓటర్లున్నారని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో చనిపోయిన వారి





ఓట్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లు, డబుల్ ఎంట్రీలు తలగించేందుకు 2022 మే 1 నుంచి 2023 మే వరకు ఓటారు జాబితా నుంచి 25వేల 923 మంది పేరుల తొలగించామని కలెక్టర్ అన్నారు. భారత ఎన్నికల కమీషన్ ద్వారా జిల్లాకు 1509 బ్యాలెట్ యూనిట్లు, 1179 కంట్రోల్ యూనిట్ల, 1270 వివి ప్యాట్లు వచ్చాయని, జూన్ నెలలో నిబంధనల ప్రకారం ఎల్ఎల్‌సి ధ్రువీకరణ చేస్తామని, దీనిపై రాజకీయ పార్టీలకు సమాచారం అందిస్తామని, ప్రతి పార్టీ నుంచి ప్రతినిధులు హాజరయ్యే ఎఫ్ఎల్‌సిలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.నర్సింహమూర్తి, పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, ఎన్నికల డిటి ప్రవీణ్, బిఎస్ పార్టీ ప్రతినిధి గొట్టె రాజు, బిఆర్ఎస్ ప్రతినిధి ఉప్పు రాజ్‌కుమార్, టిడిపి ప్రతినిధి ఎ.తిరుపతి, బిజెపి ప్రతినిధి పి.సంపత్, డి.సంతోష్, సిపిఐ ప్రతినిధి టి.సదానందం తదితరులున్నారు.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ కెజిబివి, మోడల్ స్కూల్‌లు మెరుగైన ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ కెజిబివి, మోడల్ స్కూల్‌లు మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లాలోని కెజిబివి, మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్‌లతో సమావేశమై, ఇటీవల వెలువడిన ఇంటర్ పరీక్షా ఫలితాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కెజిబివి, ప్రభుత్వ మోడల్ స్కూల్‌లలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల పరీక్షా ఫలితాలలో పాస్ పర్సంటేజ్ 90శాతంకు పైగా ఉండాలని, ఇంటర్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించాలని, 60శాతం కంటే తక్కువ మార్కులు వచ్చిన వారితో ఇంప్రూవ్మెంట్ రాసే విధంగా చూడాలని, మెరుగైన ఫలితాల సాధనలో నిర్లక్ష్యం వహించే ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, తప్పనిసరిగా విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకొని, సప్లమెంటరీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, కెజిబివి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌లు తదితరులున్నారు.





# నకిలీ విత్తనాల ఉత్పత్తి, అమ్మేవారిపై పిడి యాక్ట్ నమోదు

**- పోలీస్, వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో విస్తృత తనిఖీలు**

**- నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**- మండల స్థాయిలో స్పెషల్ టాస్క్‌పోర్స్**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల బ్యూరో, మే 19, ప్రభాతవార్త :** నకిలీ విత్తనాల ఉత్పత్తి...విక్రయించే వారిపై క్రిమినల్ కేసులు, పిడి యాక్ట్ నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సాగు ప్రారంబమవుతున్న నేపథ్యంలో రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండ ముందస్తు చర్యలు తీసుకోవడానికి పోలీస్‌లు సిద్దంగా ఉన్నారని తెలిపారు. నకిలీ విత్తనాల సరఫరా, ఉత్పత్తి, అమ్మకాలు అరికట్టడానికి వ్యవసాయ, జిల్లా పోలీస్ శాఖల ఆద్వర్యంలో మండల స్థాయిలో ప్రత్యేక స్పెషల్ టాస్క్‌పోర్స్ ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి విస్తృత తనిఖీలు, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎవరైన వ్యాపారస్తులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే స్పెషల్ బ్రాంచ్ సిఐ కరుణాకర్ పోన్ నంబర్ 87126 56411 లేదా డయల్ 100, స్థానిక పోలీస్‌లకు తెలుపాలని కోరారు. సమాచారం ఇచ్చిన వివరాలు గోప్యంగా ఉచండంతో పాటు వారికి పారితోషికాలు అందించడం జరుగుతుదని ఎస్పీ తెలిపారు. గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబందం ఉన్న వారిపై నిఘా ఉంచాలని తిరిగి అదే తరహాలో నకిలీ విత్తనాలు అమ్మినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయంతోపాటు పిడి యాక్ట్‌లు పెట్టడం జరుగుతుందన్నారు. రైతులు విత్తనాలను వ్యవసాయ శాఖ నిర్దేశించిన దుకాణాల్లో మాత్రమే కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు, పురుగుల మందులు అమ్మే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

**- విత్తనాలు కొనే సమయంలో జాగ్రత్తగా ఉండాలి**

**- జిల్లా వ్యవసాయ అధికారి బాస్కర్**

రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఒకటికి రెండు సార్లు సరి చూసుకొని కంపనీ దృవీకరించిన వాటిని మాత్రమే కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి బాస్కర్ తెలిపారు. పత్తి సాగు చేయాలనుకునే రైతులు సర్టిఫైడ్ కంపనీ సీడ్ ఆర్గనైజర్ వద్దనే విత్తనాలు తీసుకోవాలని వాటిని రైతులు కొనుగోలు చేసినపుడు ఆర్గనైజర్ నుంచి రశీదు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. తీసుకున్న విత్తనాల ప్యాకెట్ కవర్స్‌ను పంట పూర్తి అయ్యేవరకు రైతులు తమ దగ్గర ఉంచుకున్నట్లయితే ఆయా విత్తనాలను సాగు చేయడం వలన రైతులకు నష్టం జరిగితే సంబందిత ఆర్గనైజర్, కంపనీని బాద్యులను చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీలు విశ్వప్రసాద్, నాగేంద్రచారి, రవికుమార్, సిఐలు, ఎస్ఐలు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.






# ఈనెల 19 నుంచి 27 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

**- ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి - అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**




**కరీంనగర్‌ప్రభాతవార్త:** జిల్లాలోని ఈనెల 19 నుంచి 27 వరకు మున్సిపాలిటీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ తెలిపారు. గురువారం కొత్తపల్లి మున్సిపాలిటి 7వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య క్రమక్రమమును ఆమె ప్రారంభించారు. వైకుంఠ ధామం సందర్శించి తొందరంగా వైకుంఠధామం పూర్తి చేసి అందులో సోలార్ విద్యుత్, నీటి సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. నర్స ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వెంబడి మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 19 నుండి 27 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రతిరోజు సానిటేషన్ నిరంతరం జరగాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపుకై పట్టణాలు, గ్రామాలు పచ్చదనం పరిశుభ్రతతో ఉండాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు రోడ్లు శుభ్రపరచాలని, గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని, మురుగునీటి కాలువలు శుభ్రపరచాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, అంటువ్యాధులు ఫాగింగ్, యాంటీ లార్వా మేజర్స్ చేపట్టాలని, ప్రతి శుకవారం డ్రై డే పాటించాలని ఆమె సూచించారు. 100% ఇంటింటికి చేత్త సేకరణ చేపట్టాలని, అన్ని వ్యర్థాలను డంపింగ్ యార్డులకు వెంటనే తరలించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, కమిషనర్ వేణుమాధవ్, తహసిల్దార్ వెకంట్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి దేవేందర్, ఏఈ సయ్యద్ ఆసిఫ్, పర్యావరణ ఇంజనీర్ పి.రమేష్ పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఉత్సాహంగా ముగిసిన అల్ఫోర్స్ సమ్మర్ క్యాంప్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** విద్యార్థులకు సమయాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సాహం అందించాలని, వారికి అన్ని విధాలుగా చేయూతనివ్వాలని తద్వారా వారు విజయాలను చాలా సులభంగా సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో గత 21 రోజులుగా నిర్వహించబడుతున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు అన్ని రంగాలలో అవగాహన ఉండాలని, ప్రత్యేకంగా క్రీడా, సాంస్కృతిక రంగంలో పట్టు ఉన్నట్లైతే ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని, కార్యకళాపాలను ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించవచ్చని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు వేసవి కాలంలో సమయం వృధా కాకుండా, వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్యం వచ్చే విధంగా శిక్షణను నిపుణులైన, అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే స్ఫూర్తిదాయకంగా శిక్షణ ఇప్పించామని ప్రత్యేకంగా వివిధ క్రీడల్లోని విషయాలను క్లుప్తంగా తెలియజేయడం జరిగిందని, సంబంధిత అవగాహన పరిరక్షలను నిర్వహించి వారికి గ్రేడింగ్ విధానాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు క్యారంస్, చెస్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, హ్యాండ్‌రైటింగ్, డ్యాన్స్ రంగాలలో దిగ్విజయంగా శిక్షణ ఇప్పించామని చెప్పారు. 21 రోజులపాటు విద్యార్థులందరికి ప్రాథమిక విషయాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా వాటిలో పట్టు వచ్చే విధంగా ప్రోత్సాహం అందించి పాఠశాలలో శిక్షణ ఇప్పించామని చెప్పారు. 21 రోజులుగా అద్భుతమైన శిక్షణ అందుకొని రాణించినందుకు విద్యార్థులందరికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగిందని చెప్పారు. ముగింపు కార్యక్రమంలో విద్యార్థులందరికి అభినందనలు తెలిపి భవిష్యత్‌లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, హ్యాండ్‌రైటింగ్ చాలా ఆకర్షించాయి. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

